Vol. II

No· 6

11th February, 1975.
(Tuesday)
22 Magh, 1896 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions.	.. 555
Short Notice Questions and Answers.	.. 582
Presentation of Petition:	
re: Grievances of teachers.	.. 584
Matters under Rule 341 :	
re: Lathi-charge on people attending the Wrestling match in Lal Bahadur Stadium.	.. 584
re: Retrenchment of Engineering Graduates appointed under Half-a-Million Job Scheme.	.. 585
re: Cut in electric supply to agricultural pumpsets.	.. 590
re: Fall in price of cotton.	.. 592
Calling Attention to Matters of Urgent Public Importance :	
re: Indiscriminate levy and collection of paddy in Srikakulam district.	.. 596
re: Fixing of sugarcane price at Rs. 120 per ton by Government.	.. 602
re: Break-down of N. S. F. Unit at Zaheerabad.	.. 608
Messages from the Council:	611
Papers laid on the Table:	
Amendments to A. P. Vacant Lands in Urban Areas (Exemption) Rules, 1972.	.. 612
Notification issued under sub-section (2) of Sec. 9 of A.P. Motor Vehicles Taxation Act, 1963 (G. O. Rt. No. 2932 Home (Tr. II), dated 20-11-1974).	.. 612
Notification issued under sub-section (3) of Section 133 of Motor Vehicles Act, 1939.	.. 612

[Contd. on 3rd Cover·

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS. HYDERABAD.
1976

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri R. Dasaratharama Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. (Mrs.) Fathimunnisa Begum

Secretary : Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

CONTENTS—Contd.

PAGES

Papers laid on the Table—Contd.

Amendments to A. P. Brewery Rules, 1970. .. 612

Amendments to A. P. Excise (Lease of Right to sell liquor in retail) Rules, 1969. .. 613

Amendments to A. P. Denatured Spirit and Denatured Spirituous Rules, 1971. .. 613

Amendments to A. P. (Agricultural Produce and Live-stock) Markets Rules, 1969. .. 613

Government Bills:

A. P. Splitting-Up of Joint Pattas (Amendment) Bill, 1975 — (Introduced). .. 614

Statutory Resolutions and the A. P. Commercial Crops (Special Assessment) Bill, 1975. — (Passed) .. 615

Statutory Resolutions and the A. P. (Krishna and Godavari Delta Areas) Drainage Cess (Amendment Bill, 1975 (Consideration postponed to 12-2-1975). .. 634

A. P. Municipalities (Amendment) Bill, 1975. (Passed). .. 638

Announcement :

re: Time for receipt of amendments to A. P. Reserved Forests (Validation of Notification) Bill, 1975. Etc., ... 647

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twelfth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 11th February, 1975

The House met at Half Past Eight of the Clock

(Mr. Speaker, Sri R. Dasaratharama Reddy, in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

RESERVATION FOR WOMEN IN SERVICES

101—

*5238 Q.—Sri Vijayasikhamani put by Sri N. Sreenivasul Reddy (Gudur):—Will the Chief Minister be pleased to state:

(a) whether there is any special reservation for women in the State Government services, if not, whether the Government will at least hereafter adopt the method of reservation in services for women; and

(b) the names of the public and Private undertakings in which posts are being reserved for women at presen?

The Chief Minister (Sri J. Vengal Rao) (a):—No. Sir. Reservation of appointments of posts in favour of women cannot be made, as such reservation in any branch of public service offends clauses (1) and (2) of Article 16 of the Constitution of India. Posts in Institution specially provided for women are, however, filled by women only.

(b) The answear is nil so far as public undertakings under the control of the State Government are concerned. As Regards private undertakings, no information is available with the State Government.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్ష, గవర్న మెంట్‌కు సంబంధించి గరల్స్ హైస్కూల్స్ ఉంటాయి. అక్కడ తప్పకుండా స్త్రీలను నియమించి

---

* An asterisk before the name indicates confirmation by the Member.

తీరాలికదా. అట్లాగే వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్‌లో తప్పకుండా స్త్రీలను నియమించి తీరాలికదా ?

శ్రీ జె వెంగళరావు:—అట్లాంటివాటిల్లో చేస్తారు అని చెప్పాను కదా. Posts in institutions specially provided for women are, however, filled by women only.

Sri A. Sriramulu (Eluru):—I am glad that the Chief Minister is recognising the existence of Art. 16 (2). But ignoring Art.16 (2) we are making resrvations for 'local' candidates. That is violative of Art. 16 (2). When that is the case, why not some preference be given to women, because a large number of women are getting educated and remaining unemployed? Is it not possible at least to give a sort of preference to women?

శ్రీ జె వెంగళరావు :—ఇది మన రాష్ట్రానికి సంబంధించినదే కాదు దేశం మొత్తానికి సంబంధించినది కనుక—ప్రత్యేకించి ప్రిఫరెన్సు ఏమీ లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు—2):—స్త్రీలకు సంబంధించిన వాటిలో స్త్రీలను నియమిస్తున్నామని చెప్పారు. ఆ డిపార్టుమెంట్స్, ఆ సంస్థలు ఏమిటో చెబుతారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్ సంగతి ప్రభుత్వం దగ్గర లేదు ప్రభుత్వానికి సంబంధించిన డిపార్టుమెంట్స్ — Women and Child Welfare; Public Health; Ladies' section of pension payment office; educational service; educational subordinate service; Director of Women Welfare and Child welfare; Assistant Director of Women and child Welfare;

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—భవిష్యత్ జాతిని సృష్టించేది స్త్రీలుకదా. మన సమాజంలో వారు వీకర్ సెక్షన్‌గా ఉన్నారుకదా. ఏ కోణంనుండి చూసినా—స్త్రీలకు ప్రత్యేకస్థానం కల్పించాలికదా. వీకర్ సెక్షన్‌కు నాయకులైన వెంగళరావు గారు ఎందుకు వీరికొరకు ప్రత్యేక అవకాశాలు కలుగ జేయటంలేదు ?

శ్రీ జె. వెంగళరావు :—రిజర్వేషన్స్ గురించి ఇక్కడ గౌ. సభ్యులు అడిగారు. ప్రత్యేకించి రిజర్వేషన్ లేదని చెప్పాను. స్త్రీలకూ సంబంధించిన డిపార్టుమెంట్స్‌లో ప్రత్యేకించి వారికే ఇస్తున్నారని చెప్పాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్ష, గరల్స్ హైస్కూల్స్, గరల్స్ స్కూల్సులో కూడ మేల్ టీచర్స్‌ను వేయటం జరుగుతున్నది. నెంబరు ఆఫ్ క్వాలిఫైడ్ ఫిమేల్ టీచర్స్ ఉన్నప్పుడు వారితో పిలఫ్ చేయటానికి ప్రయత్నం చేస్తారా ? తూర్పు గోదావరి జిల్లాలో జిల్లా పరిషత్ స్కూల్సులో అటువంటి ఇన్‌స్టెన్సెస్ ఉన్నవి.

శ్రీ జె. వెంగళరావు :—తప్పకుండా చేస్తారు. చేయకపోతే చేయమని ఆర్డర్ ఇస్తాము

శ్రీ సిహెచ్. కాశయ్య (పాల్వంచ) :—అధ్యక్ష, ఈ సంవత్సరమును అంతర్జాతీయ మహిళా సంవత్సరముగా పరిగణిస్తున్నాముకదా. ఈ సంవత్సరం

మన రాష్ట్రములో ఒక మూడు వేలు, ఐదు వేలు అని ఒక సంఖ్య ప్రభుత్వం నిర్ణయించి చదువుకొన్న విద్యార్థినులకు, మహిళలకు ఉద్యోగాలు కల్పించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ జె. వెంగళరావు :-ఆది ఆలోచించ వలసిన విషయమే. ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు ఉండాలి అనేది సూత్రప్రాయంగా మనం అంగీకరిస్తున్నాము కనుక-ఏదో రక్షణశాఖలో తప్ప-మిగతా అన్ని శాఖలలో స్త్రీలకు కూడ సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించి-అందుకు ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—సమానం ఏమిటి ? ఎక్కువ కూడ ఇవ్వవచ్చును.

BOGUS CERTIFICATES RELATING TO INCOME AND CASTE

102—

*4864 Q.—Sri G. Bhupathi (Neralla):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that several bogus certificates relating to income and caste during the year 1973-74 have come to light when the District Collector, Hyderabad conducted enquiry into the matter,

(b) if so, the action taken against the persons who secured bogus certificates?

The Minister for Social Welfare and Technical Education (Sri Bhattam Sreeramamurthi):—(a) Yes Sir.

(b) Action is being taken against all concerned.

శ్రీ జి. భూపతి :—అధ్యక్ష, ఈ సర్టిఫికేట్ ఇచ్చినటువంటి అధికారులు ఎవరు ? వారి పేర్లు సెలవిస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇందులో రెవిన్యూ డిపార్టుమెంటువారు ఉన్నారు. బి.డి.ఓ ఉన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మనుషులు ఉన్నారు. మెడికల్ డిపార్టుమెంటు మనుషులు ఉన్నారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించినవారు కూడ ఉన్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్‌ఆలీ (ఖమ్మం) :—అధ్యక్ష, దాంట్లో లెజిస్లేటర్స్ నుండి కూడ కాస్టు సర్టిఫికేట్, ఇన్‌కమ్‌సర్టిఫికేట్ ఇవ్వమని అన్నారు. అది ఇవ్వటం జరుగుతున్నది. వీటిని గవర్నమెంట్ రికగ్నైజ్ చేస్తుందా ? లేదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—కాస్టు సర్టిఫికేట్ లెజిస్లేటర్స్ ఇస్తున్నారు. వారు ఇవ్వవచ్చును. ఇన్‌కమ్ సర్టిఫికేట్ మాత్రం—ఆది కేవలం రెవిన్యూ అథారిటిస్ నుండి మాత్రమే రావాలని యీ మధ్య ఉత్తరువు జారీచేయటం జరిగింది.

శ్రీ సి. పీటర్‌పాల్ (ప్రత్తిపాడు) : హైదరాబాద్ జిల్లాలో యీ సర్టిఫికేట్ ఇవ్వటంలో-రెవిన్యూ అధికారులు, ఇంకా గెజిటెడ్ అధికారులు ఫార్స్ కమిట్ చేశారని మంత్రిగారు చెలవిచ్చారు. ఆదాయంగురించి మునసబు సర్టిఫికెట్ చూసుకొని-లెజిస్లేటర్స్ ఇన్ కమ్ సర్టిఫికెట్ ఇస్తున్నారు పేద హరిజనులు షెడ్యూల్ కాస్ట్ వారు లంచాలు ఇచ్చుకొని, రెవిన్యూ అధి కులచుట్టూ తిరగలేకపోతే-కొన్ని చోట్ల లెజిస్లేచర్స్ ఇన్‌కమ్ సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతున్నది. లెజిస్లేటర్స్‌కు గౌరవ భంగం కలిగే విధంగా అర్డర్ జారీచేయటము సబబా ?

శ్రీ బి శ్రీరామమూర్తి :—ఇపుడు యీ రకమైన తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన వాటిలో అధికారులమీద ఏమి చర్యలు లీసుకోవాలనేది ఆలోచిస్తున్నాము వారిపైన చర్యలు తీసుకోమని ప్రాయిజం జరిగింది. తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన ఎం. ఎల్ఎ పై ఏమి చర్య తీసుకోవాలలో తెలియటంలేదు చర్య తీసుకోవాలని అనకోవటంలేదు. ఇటువంటి సమస్య ఉత్పన్నం కాకుండ ఉండటానికి-ఎవరైతే సర్టిఫికెట్ ఇస్తారో వారిపై చర్య తీసుకొనటానికి ప్రయత్నం జరుగుతున్నది

Sri A. Sriramulu : -This has developed in to a racket. Ten years ago, in 1964 the then Finance Minister, Dr. Chenna Reddy, has made a very specific reference to the racketing, in his budget speech; and he assured the House that an effective machinery would be set up to check up the issue of bogus in come certificates I want to know what steps have been taken by the Government to arrest this racket ?

శ్రీ బి శ్రీరామమూర్తి: — ప్రభుత్వం మే 74 లో కొన్ని ఉత్తరువులు జారీ చేసి ప్రతీ జిల్లాలో కాస్ట్ సర్టిఫికేట్ ప్రత్యేకించి షెడ్యూల్డ్ కాస్ట్, బాక్‌వర్డ్ క్లాసెస్ గురించి ఎవరైతే ఇచ్చారో, అవి ఔట్ చక్ చేసి, ఆ రకమైన స్పూరియస్ కేసులు, బోగస్ కేసులు ఉంటే చర్యలు తీసుకోవలసినదని ఉత్తరవు జారీచేయటం జరిగింది. ఇంతకుమించి ఒక మెకానిజమ్ ఎవాల్వ్ చేసి దీనిని అరికడితే బాగుంటుందనే సూచనను అంగీకరిస్తున్నాను. అది చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—సమాజంలో యీ అసమానతలు, అక్రమాలు, యీ కాస్ట్‌ఇజమ్, క్లాస్‌ఇజమ్-యీ క్లాస్ డివిజన్‌వల్ల వచ్చాయి. ఈ ప్రభుత్వము నాగరిక ప్రభుత్వం అయితే, కాస్ట్ ఇజమ్, క్లాస్‌ఇజమ్ ఎందుకు ఎబాలిష్ చేయటానికి పూను కోదు?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— కాస్ట్‌ఇజమ్ ఎబాలిష్ చేయటానికి సి. వి కె. రావు గారు తోడ్పడితే వారితోబాటు నేనుకూడ కృషిచేస్తాను. అది వాలంటరీ బేసిస్‌పైన చేస్తాను. చట్ట రూపంలో కాదు. కాన్‌స్టిట్యూషనల్ ప్రివిలేజెస్, రైట్స్ ఎవరికైతే ఉన్నాయో వాటిని రక్షించటానికి, ప్రిజర్వ్ చేయటానికి, ఇంప్రూవ్ చేయటానికి సంబంధించిన ప్రశ్న ఇది. ఇపుడు నేను దీనినిగురించి చెబుతున్నాను.

శ్రీ సి దాస్ (సత్యవీడు ఎస్. సి.) :— ఇన్‌కమ్ సర్టిఫికేట్ ఏం. ఎల్. ఏలు కాకుండా, అధికారులు ఇచ్చేదానికి అధికారం ఇచ్చారు మంచిదే. కాని విద్యార్థులు తాలూకా ఆఫీసుకువెళ్ళి తహశీల్‌దార్ దగ్గరనుండి ఇన్‌కమ్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలంటే నాలుగురోజులు ఐదు రోజులు పడుతున్నది. ఆ అధికారము డిప్యూటీ తహశీల్‌దార్‌కు

ఇచ్చి, విద్యార్థి ఏ రోజు వెడితే ఆ రోజే-అతడికి సర్టిఫికేట్ ఇచ్చేటట్లు ఉత్తరువు జారీచేస్తారా?

శ్రీ బి. శ్రీరామూర్తి :—తహశీల్‌దార్ దగ్గరనుండి సర్టిఫికెట్ పుచ్చుకోవట ములో జాప్యం జరుగుతున్నది, ఇబ్బంది జరుగుతున్నది అనే మాట కూడ వింటున్నాను ఆది తొలగించటానికి ఏ రకమైన చర్యలు తీసుకోవాలో, ఆ రకమైన చర్యలు తీసు కొని, అటువంటి ఇబ్బంది లేకుండా తొందరగా సర్టిఫికెట్ ఇచ్చే ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. భూపతి :—ప్రతి విద్యార్థి స్కాలర్‌షిప్‌కు అప్లయి చేస్తున్నాడు 8 40 a.m.
ధనవంతుడు అయిన విద్యార్థి తనకు ఆసలు యిన్‌కం లేదని సర్టిఫికెట్ తీసుకుంటు న్నాడు ఒక బీద విద్యార్థి 100 రూపాయలు యిన్‌కం ఉన్నదని సర్టిఫికెట్ తీసు కుంటున్నాడు. అప్పుడు యిన్‌కం లేదు ఆన్న విద్యార్థికి స్కాలర్‌షిప్ దొరుకుతున్నది. అందుచేత ఈ సర్టిఫికెట్ యిస్యు చేయడంలో సరైన నిర్ణయం తీసుకోబోతున్నదా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఈ సర్టిఫికెట్ పుచ్చుకొనే వారి మీద యున్నది. యిచ్చే వారి మీద యున్నది. పుచ్చుకొనే వారిని ఏమి చెక్ చేయలేము గాని యిచ్చే వారిని చెక్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నం గట్టిగానే జరుగుతున్నది డిటెక్ట్ అయిన కేసుల విషయంలో కఠినమైన చర్యలు తీసుకుంటే అది ఎఫెక్టివ్ డిటెరెంట్‌గా పని చేస్తుందని నమ్ముతూ ఆ రకమైన తీవ్ర చర్య గురించి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్ :—బోగస్ సర్టిఫికెట్స్ కాస్టు గురించి యిచ్చాము అన్నారు ఏ కులపు వారికి ఏ కులం పేరు పెట్టి తప్పుడు సర్టిఫికెట్స్ యిచ్చారు వివరాలు చెపుతారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మొత్తం 13 కేసులు ఆ రకంగా డిటెక్ట్ అయి నాయి షెడ్యూల్ కాస్టు అని 8 మంది సర్టిఫికెట్స్ పొందారు, బాక్‌వర్డ్ క్లాస్ అని ఆయిదుగురు సర్టిఫిట్ పొందారు. ఇవన్నీ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజ్ సీట్స్ అని కాన్‌స్టిట్యుషనల్ ప్రివిలెజెస్‌కు సంబంధించిన రిజర్వేషన్ ఉన్న సీట్స్‌కు సంబం ధించినవి కావు. కాలేజియేట్ కోర్సెస్ మాత్రమే చదువుతున్నవి.

శ్రీ ఎస్. సుబ్బారెడ్డి (ఆళ్లగడ్డ) : ఇప్పుడు విద్యార్థులు యిన్‌కం సర్టిఫికెట్ కొరకు రెవిన్యూ ఆఫీసర్స్ చుట్టూ తిరగలేక అవస్థపడుతున్నారు. విలేజ్ ఆఫీసర్స్ సర్టిఫికెట్‌పైన ఎమ్.ఎల్.ఎన్. యిన్‌కం సర్టిఫికెట్ యిచ్చే దానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—విలేజ్ ఆఫీసర్ సర్టిఫికెట్ సరిపోతుందనే అభి ప్రాయం వారికి ఉన్నట్లయితే నేను అది అంగీకరించడం లేదు. దానిని మేము చెక్ చేసి అది సరైనదో కాదో బాధ్యత తీసుకొని మేము మళ్లీ యింకొకటి యివ్వడలచు కొన్నామంటే అది వారికి కూడ యిబ్బంది అవుతుంది.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—ఇన్‌కం సర్టిఫికెట్ విషయంలో ఒక స్టూడెంట్ పోయి డిప్యూటీ కాసిల్దారు, కాసిల్దారును అప్రోచ్ అయితే రెవెన్యూ యినస్పెక్టరు, రెడ్డికి కరణమునకు పంపించి వారి నుంచి సేకరించిన తరువాతనే యిస్తే దానికి ప్రయత్నం చేస్తారు. గౌరవసభ్యునికి అప్పగిస్తే ఆ కాన్‌స్టిట్యుయన్సీలో

ఉండే వారి పరిస్థితులు ఆయనకు బాగా తెలుస్తాయి. ఉద్యోగస్థులను విడిచిపెట్టి, ఎమ్. ఎల్. ఏస్ దానిని సర్టిఫైచేసే దానికి ప్రయత్నం చేస్తే బాగా ఉంటుంది. ఆ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మొదటి నుంచి ఆ రకంగా యున్నది. ఇప్పుడు మాత్రం అధికారులకు అప్పగించాము. ఏమి జరుగుతుందో, ఎలా జరుగుతుందో కొంతకాలం చూద్దాము.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—ఈ సర్టిఫికెట్స్ విషయంలో జాప్యం జరుగుతున్నదని మంత్రిగారు చెపుతున్నారు. సర్టిఫికెట్ యిచ్చిన తాసిల్దారు పైన యాక్షన్ తీసుకున్నారా ? ఎమ్. ఎల్. ఏ లకు యిస్తే బాగా ఉంటుందని కొంత మంది మిత్రులు చెప్పారు. అది సరైనది కాదు విలేజి పట్వారి, గిర్దావరు, తాసిల్దారుదాకా పోతేనేగాని రాదు. ఇవన్నీ బోగస్ సర్టిఫికెట్స్ నడుస్తున్నాయి కులం సర్టిఫికెట్ ఎమ్ ఎల్. ఏ లకు యిచ్చినారు. ఇది సరైన పద్ధతి కాదు. అది కూడ తాసిల్దారుకు యివ్వాలి. ఎందుకంటె గ్రామంలో ఉంటాడు. కాబట్టి గ్రామంలో పని చేస్తాడు. హరిజనుడా, రెడ్డి, ముస్లిం, కోమటి, బలిజ అనేది తెలిసి ఉంటుంది అందుచేత దానిని గురించి ఎమ్ ఎల్.ఎ. లకు యిచ్చినది మార్చేసి పటేల్ పట్వారీలకు ఆర్డర్స్ యిస్తే మంచిగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :-దీనిమీద యాక్షన్ యినిషియేట్ చేశామని చెప్పాను. తాసిల్దారు వగైరా ఎవరైతే పొరపాటు సర్టిఫికెట్ యిచ్చారో వారిమీద యాక్షన్ యినిషియేట్ చేయడం జరిగింది. ప్రస్తుతం ఎడాప్టు చేస్తున్న విధానం కూడ యిదివరకే మనవి చేశాను.

శ్రీ విజయశిఖామణి (తుని) :—ఇన్‌కం సర్టిఫికేటు యివ్వడంలో మరొకపద్ధతి కూడ అవలంబించవచ్చు. ఉద్యోగులు కొందరు గవర్నమెంట్ జాబ్స్ చేస్తూ ఉంటారు. ఆ డిపార్టుమెంట్‌లో పనిచేసే వారికి ఆ డిపార్టుమెంట్ హెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ నుంచి యివ్వడం, ఉద్యోగం లేక వ్యవసాయం చేసుకొనే వారికి, నాన్ ఆఫిషయల్స్ యివ్వడం రెండు పద్ధతులు ప్రవేశపెడితే బాగా ఉంటుంది. ఈ పద్ధతి ప్రవేశపెడతారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇది నాకు అర్థం కాలేదు. ఎవరైతే సర్టిఫికెట్స్ అడుగుతున్నారో వాళ్ల పేరెంట్స్ ఏ వృత్తిలో ఉన్నారో ఆ డిపార్టుమెంట్‌కు సంబంధించిన మనుష్యుల చేత సర్టిఫికెట్స్ కావాలి అంటున్నారు. ఇది యింకో ప్రొసెస్. సాధ్యం కాదు. అవసరము లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అభ్యర్థి గ్రామం నుంచి వచ్చేవాడు అయితే అతనికి ఆస్తి ఏమి యున్నదో గ్రామాధికారికి తెలుస్తుంది. అదే మునిసిపాలిటీలో వాడు అయితే వార్డులో తెలుస్తుంది. ఉద్యోగస్థుల కొడుకులు అయితే ఆ పై ఉద్యోగస్థులకు తెలుస్తుంది. తెలియాల్సింది వీరికి. రెవిన్యూ యినస్పెక్టర్ సంతకం పెట్టినా ఎమ్. ఎల్. ఏ. సంతకము పెట్టినా, తాసిల్దారు సంతకం పెట్టినా ఎవరో ఒకరి ఆధారం మీద పెట్టవలసిందే తప్ప పర్సనల్ నాలెడ్జి ఉండడం కష్టం. అటువంటప్పుడు ఆస్తి ఉన్న చోటు విలేజ్ అయితే గ్రామాధికారి, మునిసిపాలిటి అయితే కన్‌సర్వన్సీ కౌన్సిలర్, ఆఫీసర్ అయితే ఆ పై ఉన్న అధికారి ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు

చేసేటట్లయితే దానిమీద ఎవరైనా సంతకం చేయవచ్చు. ఆ పద్ధతి మంత్రిగారు అవలంబిస్తారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి :—ప్రస్తుతం మన విధానం చాలాస్పష్టంగా యున్నది. అన్ని విధాల బాగా ఉంటుంది ఇన్‌కం సర్టిఫికెట్ యిచ్చే ప్రభుత్వ అధికారి, ఆ యిచ్చిన తప్పు ఒప్పులకు బాధ్యత తీసుకోవలసిన అధికారిగా ఉండాలి. అవసరం అయితే ఆతని మీద మనం చర్య తీసుకోడానికి వీలుగా ఉండాలి. ఆ రకమైన అధికారికి. మాత్రమే బాధ్యత అప్పగిస్తున్నాము. ఆ రూపంలో కొంతవరకు బాగానే నడుస్తున్నది. విలేజ్ ఆఫీసర్ నుండి తీసుకొని యివ్వనీయండి లేక యింకోరకంగా యివ్వనీయండి ఇచ్చిన గెజిటెడ్ ఆఫీసర్ పూర్తి బాధ్యత తీసుకొని ఉత్తరోత్తర వచ్చే ప్రమాదాలకు పర్యవసానాలకు తయారుగా ఉండి యివ్వవలసి ఉంటుంది. ఈ రోజు ఆ రకమైన బాధ్యత ఆతని మీద పెడుతూ ఈ అవకాశం కల్పించామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. పీటర్ పాల్ :—మంత్రిగారు మొదటి నుంచి చెపుతున్న దానిని బట్టి గౌరవ సభ్యులను గౌరవసభ్యులే నమ్మలేని పరిస్థితిలో ఉండిపోయాం. మన యొక్క బాధ్యత ఏమో మనం చేసే పనులు ఏమో మనమీద మనకే విశ్వాసం లేనట్లుగా మాట్లాడుతున్నారు ప్రజాస్వామ్యంలో గౌరవనీయ సభ్యులందరికి సమానమైన బాధ్యతలు ఉన్నాయి సభ్యులు చేసే వాటి మీద ఎవ్వరు అజమాయిషి చేస్తారని వారు చెప్పారు. మంత్రులు కూడా సర్టిఫికెట్స్ యిస్తారా. వారి మీద ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరిమీద ఎవరు అజమాయిషి చేయడం లేదు ఎవరికి అగౌరవం ఆపాదించడం లేదు. గౌరవం, అగౌరవం మనం చేసే పని వల్ల వస్తుంది మనం చేసే పనుల వల్ల అగౌరవం వచ్చినదని ఆరోపించడానికి కూడ నేను తయారుగా లేను తప్పుడు సర్టిఫికెట్ యిచ్చే ఎమ్. ఎల్. ఎ. లను చూసి ఏమి అనాలి ఏమి అనడానికి కూడ నేను తయారుగా లేను అయితే ఎవరి మీద చర్య తీసుకోడానికి అవకాశం ఉన్నదో అటువంటి ప్రభుత్వ ఉద్యోగికి మాత్రం తప్పచెప్పడం జరిగిందని మనవి చేశాను. ఇది సరైన విధానం అని నేను అనుకుంటున్నాను శాసనసభ్యులను అగౌరవ పరచడం నాకు యిష్టం లేదని మనవి చేశాను.

శ్రీ బి రామశర్మ (దేవరకొండ) :—శాసనసభ్యుల ద్వారా యివ్వడం జరిగితే అనేక అవకతవకలు జరుగుతున్నాయని అంగీకరించారు రెవెన్యూ అధికారులు యిస్తే రెవెన్యూ అధికారుల ద్వారా కూడ అలాంటి అవకతవకలు జరుగుతున్నాయని వారు అంగీకరించారు ఈ సందర్భంలో రెవెన్యూ అధికారులకు యిస్తే, వారు దరఖాస్తు యిస్తే వారు రెవెన్యూ యినస్పెక్టరుకు వ్రాసి, గ్రామానికి వెళ్ళి విచారణ జరిపి అది వచ్చేవరకు ఏ 15 రోజులో పడుతుంది అంతవరకు దరఖాస్తులు పెట్టుకొన్న వారు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి, డబ్బులు ఖర్చుపెట్టుకోవలసిన పరిస్థితి అవసరం అయితే డబ్బులు యిచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది దానిని దృష్టిలో పెట్టుకొని కనీసం దరఖాస్తు యిచ్చిన మూడు రోజులలోనో రెండు రోజులలోనో ఈ సర్టిఫికెట్ అందివ్వాలనేది ఏమైనా ప్రవేశపెడతారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ముందే మనవి చేశాను. ఈ సర్టిఫికెట్ యిచ్చే టప్పుడు కొంచెం ఆలస్యం జరుగుతోంది. కొంత యిబ్బందికి గురి అవుతున్నారు.

అటువంటి వివరాలు తెలిసిన తరువాత దీనిని తొందరగా చేసే దానికి మార్గం యున్నదా, ఏ రకమైన పద్ధతి చేస్తే బాగా ఉంటుంది. దానిని గురించి ఆలోచన చేసి యిబ్బంది తొలగించడానికి, జాప్యం తగ్గించడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

Sri C. V. K. Rao :—The Minister is invoiving the legislators as giving bogus certificates. He being a Minister can haul up the M. L. C concerned, but this kind of statement is most damaging, You have to ask him not to make such sweeping remarks.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అలాంటిది ఏమి చేయలేదు ఆ ఉద్దేశ్యం కూడ నాకు లేదు

Distribution of Cards for Fertilizers

103—

* 4792 (Z)- Q- Sri Nissankararao Venkatratnam:—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether distribution of cards for distribution of fertilizers has been completed in the State;

(b) whether the Govt. would abridge the procedure in granting cards; and

(c) whether licences for sale of pesticides withheld in the office of Dy. Director of Agriculture, Guntur for a long time?

The Minister for Agriculture (Sri. J. Chokka Rao):—(a) The distribution of fertiliser cards has almost been completed in all Districts except in few cases which could not be distributed due to certain difficulties (like absentee landlords etc.) Collectors are takeing expeditious action to complete distribution in the remining cases also.

(b) As explained in answer to clause (a), the issue of fertiliser cards was almost completed except in a few cases. It is already provided in the Government Order that in cases where fertiliser cards are not issued, the distribution shall be made on permits issued by the Assistant Agricultural Officers. The present procedure has been introduced since 1 6-74. Government have been reviewcing the position from time to time and taking timely steps to answer speedy distribution of fertilisers to farmers.

(c) No Sir.

8-50 a.m.

(ఎ) ఎరువుల కార్డుల పంపకం అన్ని జిల్లాలోను దాదాపు పూర్తి అయినది. ఎక్కడయినా రైతులు లేకపోయినందువల్ల. ఆ ఇబ్బందివల్ల కొద్దిమంది మాత్రం యివ్వవలసి వుంది. ఈ సందర్భంలో కూడా పంపకం పూర్తి చేయడానికి కావలసిన సత్వర చర్యలు జిల్లాకలెక్టరులు తీసుకొనుచున్నారు.

(బి) క్లాజు-ఎ లో చెప్పినట్లుగా కొద్దిమందికి మాత్రం కార్డుల పంపకం చేయవలసివున్నది దాదాపుగా పూర్తియినది. ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలలో కార్డ్సు పంపకం కాని సందర్భాలలో అసిస్టెంటు వ్యవసాయశాఖాధికారులు యిచ్చిన పర్మిట్సుపై ఎరువులు పంపకం చేయమని ఆదేశమివ్వబడింది. ప్రస్తుతం విధానం 1-6-74 నుంచి అమల్లోకి వచ్చింది ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు ఎరువులు శీఘ్రగతిని పంపకమగుటకు కావలసిన చర్యలు సకాలంలో తీసుకొనుచున్నారు

(సి) లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—పీటి పంపకం పూర్తి కాలేదన్నది యదార్థం మంత్రిగారే ఒప్పుకున్నారు. అయితే, కొంతవరకు మాత్రమే పూర్తి కాలేదంటున్నారు కాని, చాలావరకు పూర్తి కాలేదు. రెండవది- ఈ కార్డ్సు ముంజూరు చేసే విధానాన్ని సంగ్రహపరచడం చాలా అవసరం ఎందుకంటే-కరణం సంతకం చేయాలి. తరువాత వి. ఎల్. డబ్ల్యు సంతకం చేయాలి, ఆ తరువాత తహసిల్దారు సంతకం చేయాలి. చాలా లెబోరియస్ ప్రాసెస్ పెట్టారు. ఇది సింప్లిఫై చేయడానికి ప్రభుత్వం వారేమైనా మార్గం సూచిస్తారా అంటే అందుకు సరియైన సమాధానం రాలేదు. ఈ ప్రాసీజర్ సింప్లిఫై చేయవలసిన అవసరమెంతయినా వుంది. దానిని గురించి ఏమి చెబుతారు?

శ్రీ జె. చొక్కారావు:—ఇప్పుడు, దాదాపు 69 లక్షలవరకు పంపకం కావలసివున్న కార్డులలో దాదాపు 65 లక్షల కంటే ఎక్కువగానే పంపకం చేయడం జరిగింది. ఇవి గతమాసం క్రిందవున్న వివరాలు, దానితరువాత, జిల్లా కలెక్టర్సు కూడా ప్రత్యేక శ్రద్ధతీసుకుని ఎక్కడెక్కడయితే, ఏ ఊళ్లలో అయితే సరిగా జరగలేదో, అక్కడ ఆ లోపాలను సరిదిద్దమని, డెప్యూటీ కలెక్టర్సు, కలెక్టర్సు సహకారంతో యిది చేయమని చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి చాలామంది కలెక్టర్సునుంచి పూర్తి చేశామనే రిపోర్సు అందాయి ఇప్పుడు కార్డ్సు యిప్పడమంటే - అందులో అతనికి ఎంత భూమివుంది; ఎంత విస్తీర్ణత వుంది అనే రికార్డుకు సంబంధించిన వివరాలు పొందుపరచవలసి ఉంటుంది ఇది కరణం, తహసిల్దారు; కలెక్టరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే పెద్ద యిబ్బందేమీలేకుండానే జరిగిపోతుంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అక్కడక్కడా కొన్నిలోపాలు జరిగినట్లు, అలస్యం జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు కూడా గవర్నమెంటుకు రావడం, దానిపై తిరిగి కలెక్టర్సును ప్రత్యేకశ్రద్ధ తీసుకోమని కోరడం జరిగింది. గౌరవసభ్యులు దీనికి, ఇంతకంటే సులువైన పద్ధతి ఏమైనా సూచిస్తే ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):— ఈ పైర్లు కార్డ్సుపై నమోదు చేసేది గ్రామ కమిటీ, వి.డి.ఓ, కరణం - ముగ్గురూ వుండాలి. కాని, గ్రామ సంఘం అనుమతి లేకుండానే వి.డి.ఓ, కరణం ఏకమై రైతులతో సంబంధం లేకుండానే - కొన్ని కార్డ్సు పోగు చేసుకుని వాటిపై యివన్నీ వ్రాయించుకుని, అసలు గ్రామ సంఘం యొక్క అధికారం లేకుండానే వారియొక్క అనుమతి లేకుండానే ఎరువులు సంపాదించి బ్లాక్ మార్కెట్ చేస్తున్న ఉదంతాలు చాలా వున్నాయి. ఇవి మేము అనేక దపాలు అక్కడవున్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది కాని, దానిపై చర్య ఏమీ

తీసుకోలేదు, దానిపై ఖచ్చితంగా గ్రామ సంఘం అనుమతి పొందాలని చెప్పాలి. పొందకుండా పర్మిట్లు యిచ్చే దానిపై ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ జె. చొక్కారావు :— ఇప్పుడు యీ గ్రామ సంఘాలు, యీ పర్మిట్లు ఇవ్వడంలో నమోదు చేయడంలో తప్పులేమైనా వుంటే రెండవ పంటకు — రబీకి సంబంధించినంతవరకు పంచాయత్‌రాజ్ శాఖనుంచి కూడా అన్ని పంచాయితీ సమితులకు పంపించి యీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, వి.ఎల్.డబ్ల్యూస్‌ను కూడా వెరిఫికేషన్ చేసి ఎక్కడయినా ఏదయినా లోపమున్నా, కార్డు దొరకకున్నా, కార్డులో తప్పు ఎంట్రీస్ జరిగినా, జిల్లా కలెక్టరు తనయొక్క సిబ్బందిని ప్రతి బ్లాకుకు రెస్పాన్సిబుల్ చేసి, యిటువంటి కంప్లెయింట్స్ ఎక్కడయినా వస్తే, ఆ కంప్లెయింట్స్‌పై వెంటనే విచారణ చేసి, విలేజ్ కమిటీ సరిగా సూచించినా, సూచించకున్నా, ఆలస్యం చేసినా రైతులకు మాత్రం సమయానికి ఎరువులు దొరకాలనేటటువంటి ఆదేశాలు యివ్వడం జరిగింది. చాలాచోట్ల జిల్లా కలెక్టర్లు వచ్చిన కంప్లెయింట్స్‌పై వెంటనే చర్య తీసుకుని, యీ రెండవ పంటలో రైతులకు చాలా సులువుగానే చాలావరకు సంతృప్తికరంగానే ఎరువులు అందజేయడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— మంత్రిగారు యిచ్చిన ఇన్‌ఫర్మేషన్— 69 లక్షల మందికి కార్డు యివ్వవలసివుంటే 65 లక్షలకు పైగా యిచ్చామన్నారు. ఇది పొరబాటైన అభిప్రాయం. ఎందుకంటే—కార్డు ఏ సమితులలో అయితే ప్రింటు చేయించారో — ప్రింటు చేయించినచోట డిస్ట్రిబ్యూషన్ జరిగిపోయివుంటుందనేది తప్పు అభిప్రాయంలో ప్రభుత్వం వుంది. నెల్లూరు జిల్లాలో ఒకటి రెండు సమితులలో ఎక్కడా కూడా కార్డు డిస్ట్రిబ్యూషన్ జరగలేదు, తాలూకా ఆఫీసులో నిలిచిపోయినవి. ఒక్కొక్క తాలూకా ఆఫీసులో 40 వేలు, 50 వేలు కార్డు తహసిల్దారు సంతకం కొరకు నిలిచిపోయినవి. ఇన్ని వేల కార్డులపై తహసిల్దారు సంతకం పెట్టడం అలవి కాని పని. అనవసరంగా తహసిల్దారుకు యీ ఉద్యోగం యిచ్చి, వారు పెట్టలేక, ఏ సమితిలోను యీ కార్డు అందని పరిస్థితి ఏర్పడింది వెంటనే దీనిపై యాక్షన్ తీసుకుంటారా ?

శ్రీ జె. చొక్కారావు :— నా దగ్గరవున్న వివరాల ప్రకారం నెల్లూరులో 3,58,568 కార్డు పంపకం చేయవలసివుండగా, పంపకం జరిగినటువంటిది 2,61,126 కార్డులు దీనిపై జిల్లా కలెక్టరును ప్రత్యేక శ్రద్ధ తీసుకోమనడం జరిగింది. ఆ తరువాత, కలెక్టరు నుంచి కూడా చాలావరకు పంపకం జరిగినట్లు రిపోర్టు రావడం జరిగింది ఈ విషయంలో, గౌరవసభ్యులు చెప్పినట్లుగా, పూర్తిగా జరగకుండా పోయింది అన్నది మాత్రం యదార్థం కాదు. ఇంతకుముందువున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రబీ పంట సమయంలో కలెక్టర్లు కొంత కష్టపడి పనిచేసినమాట యదార్థం. ఇంకా లోపం వుండవచ్చు ; ఏదీ వున్నప్పటికి, యిది సులువైన పని కాదనే ప్రభుత్వం అనాడు యీ ప్రవేశపెట్టేటప్పుడే కార్డు పంపకం జరుగకున్నా ఆ రైతులకు యిబ్బంది కలుగకుండా, ఆటువంటివారికికూడా పర్మిట్లుపై వారికి అవసరమున్న ఎరువులు ఇవ్వాలని చెప్పడం జరిగింది గౌరవసభ్యులు శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పినట్లు ఎక్కడయినా నెల్లూరు జిల్లాలో యీ కార్డు పంపకంలో లోపాలువుంటే వాటిని సవరించి సత్వరమే పూర్తిచేయమని జిల్లా కలెక్టరుకు తెలిపి ప్రత్యేక చర్య తీసుకుంటుంది.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపూర్) :—మా అనంతపురం జిల్లాలో—హిందూపూర్, మడకసిర, గోరంట్ల, పెనుగొండలలో యింతవరకు కార్డ్సు పంపకం జరగలేదు. ముఖ్యమంత్రిగారు ఆదేశమివ్వడం కూడా జరిగింది ఈ సంవత్సరం 6 వేల టన్నులు యిచ్చారు ? ఎప్పుడూ యివ్వనంత ఎరువులు యీ సంవత్సరం మాకు యిచ్చినా, అగ్రికల్చర్ సెక్రెటరీ, డైరక్టర్ వారు యిచ్చిన ఆదేశం కూడా కలెక్టరు పాటించలేదు. 25 పర్సెంట్ కమర్షియల్ క్రాప్స్‌కు యివ్వమని ఆదేశం వుంది. ఈ నాలుగు ప్రాంతాలలో 20 వేల ఏకరాలలో చెరుకు, 50వేల ఎకరాలలో మిర్చి వుంది, కాని, అక్కడ ఒక్క కె.జి కూడా యివ్వలేదు. ఇప్పుడయినా వెంటనే ఆదేశలిచ్చి వెంటనే రైతులకు అందజేస్తారా ? మైసూరు స్టేట్ నుంచి తెప్పించి వేసుకున్నాం ఒక్క కె.జి కూడా అక్కడ ఇవ్వలేదు ఇది సత్యం, ముఖ్యమంత్రిగారు యిచ్చిన ఆదేశం కూడా పాటించలేదు, కలెక్టరుగారు, వెంటనే ఇప్పుడయినా పెలిగ్రాంపై ఆదేశాలు యిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—అనంతపూర్‌లో కార్డ్సు పంపకంలో కొంత ఆలస్యం జరిగిన మాటయాధార్థం. నేను కూడా వెళ్లి అక్కడ జిల్లా పరిషత్తు సమావేశంలో—జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శాసనసభ్యులు అందరూ వున్నప్పుడు కూడా కలెక్టరుకు ఒక డేట్ ఫిక్స్ చేసి ఆ డేట్‌లోపల అందరికీ కార్డ్సు పంపకం చేయాలని చెప్పడం జరిగింది. కలెక్టరునుంచి, ఆ తరువాత ఏ కొద్ది భాగమోతప్ప చాలా వరకు పంపకం చేసామని రిపోర్ట్సు కూడా వచ్చాయి ఇంకా కొంతమందికి రాలేదంటే—మా మధ్యకూడా మళ్లీ కలెక్టరుకు వ్రాసి చెప్పడం జరిగింది. కమర్షియల్ క్రాప్స్‌కు 25 పర్సెంట్ అని పెట్టినది ఒక్క అనంతపూర్‌కి కాదు, అన్ని జిల్లాలో కూడా అక్కడి స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఎరువు సరఫరా మెరుగైంది కాబట్టి అక్కడ అంజెకంటే పెంచవలసిన అవసరముంటే పెంచమని కూడా కలెక్టర్సుకు ఆదేశాలివ్వడం జరిగింది అనంతపూర్‌లో ఎరువులస్టాక్ బాగావున్నది. దేవునిదయవల్ల శాసన సభ్యుల సహకారంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఎరువులు ఎక్కువ సంపాదించడంలో మంచి ఫలితాలు వచ్చాయని మనవిజేస్తున్నాను.

శ్రీ పి వి రమణ (అనకాపల్లి) :—కార్డులు యివ్వడం జరిగింది. కార్డులు 9-00 a. m.
ఇచ్చినప్పటికీ కూడ ఎరువులకు వెళ్లాలంటే రైతులు వి. డి. ఓ.ల దగ్గరకు వెళ్ళి నాలుగైదు మంది రైతులకు కలిపి ఒక పర్మిట్ వ్రాయించుకొని వెడితే తప్ప ఎరువులు యిచ్చే సమస్య లేదు. ఒక రైతు తనంతటతానే కార్డు పట్టుకువెడితే ఎరువులు యిచ్చేటట్లుగా ఆర్డర్సు జారీ చేస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—డీలర్సు అన్ని ప్రదేశాలలోనూ లేరు. గోడౌన్సు ఎక్కువగా లేవు. కాబట్టి వై జాగు జిల్లాకు సంబంధించినంతవరకూ ఎక్కువ గోడౌన్సు వుంటే తెరిచి, రైతులకు అందుబాటు చేయాలని కలెక్టరుకు ఆదేశాలివ్వడం జరిగింది ఎరువులను రైతు దగ్గరకు తీసుకువెళ్లడానికి పంచాయతి సమితులుగాని. జిల్లా పరిషత్తులు గాని, పంచాయతీలుగాని వారి సొంత ఫండ్సునుంచి నో ప్రాఫిట్ నోలాస్ బేసిస్ మీద యివ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది. కో ఆపరేటివ్ సంఘాలు కూడ తమ నిధుల నుంచి నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్ మీద తీసుకువెళ్ళడం జరుగుతున్నది. కృష్ణా జిల్లాలో యీ స్కీము విజయవంతంగా జరిగింది. లేక, జిల్లా కలెక్టరు—ఆ డీలరు

తూ డా లారీలలో ట్రాన్స్‌పోర్టు చేసి తీసుకువెడితే ట్రాన్స్‌పోర్టు ఎక్స్‌పెండిచరు తీసుకునే షరతుమీదకూడా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎస్. ఏ. నాగిరెడ్డి (మైదుకూరు) :—కార్డుల సిస్టం బాగానే వున్నది. ఈ సంవత్సరం పంపకం బాగానే జరుగుతోంది వందశాతం కూడా సాధ్యమైనా, గవర్నమెంటుకానీ, అగ్రికల్చరు డిపార్టుమెంటుగానీ యిస్తున్నది. ఈ విధంగానే అమలు జరపాల్సి వస్తుంది కానీ మళ్లా ఇంత పర్సంటేజీ అని ఎవరికైనా వదిలితే ప్రమాదం కొంటి యిస్తున్న పద్ధతే ఉండాలని కోరుతున్నాను. (జవాబులేదు)

శ్రీ ఎస్. అమరనాధరెడ్డి (వాయల్‌పాడు) :—విలేజి లెవెలు కమిటీ, సమితి లెవెలు కమిటీ, జిల్లా కమిటీ—ఇవన్నీ కలిసి అంచనాలు తయారు చేసేటప్పటికి పుణ్యకాలం—కలుపుతీసే కాలం అయిపోతున్నది. ప్రభుత్వంవారు పునరాలోచించి కలుపు తీసే సైజుకు రైతులకు ఎరువులు సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. చొక్కారావు :—ఈ జిల్లా కమిటీల పద్ధతి గౌరవ శాసనసభ్యులు చెప్పినదానిమీదనే ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామకమిటీగానీ, సమితి కమిటీగాని సమయంమీద ఎక్కడైనా సమావేశమై సరిగా నిర్ణయం చేయకపోతే కలెక్టరే స్వయంగా నిర్ణయం తీసుకొని ఎరువులు పంచాలనే ఏర్పాటుకూడ జరిగింది. వచ్చే ఖరీఫుకు యిప్పటినుంచే విలేజి ప్లానులు తయారు చేయాలనే కార్యక్రమం తీసుకున్నాము. అందరి సహకారంతో ఖరీఫులో 2 లక్షల టన్నులు కూడా ఎలాటు అయింది. అందువల్ల ఖరీఫులో యిబ్బంది వుండదు.

*శ్రీ డి ప్రకాశం (అద్దంకి) :—కార్డులు యిచ్చినప్పటికి హరిజనులకు మెన్యూర్స్ అందడం లేదు. గుంటూరులో ఒక హరిజన ఆఫీసరు వున్నాడు ఆయన హరిజనులకు కొద్దో గొప్పో సహాయం చేస్తున్నాడనే నెపంతో ఆయనను అక్కడనుంచి మార్చేశారు. హరిజనులకు రక్షించే హరిజన ఆఫీసరును—అపరాధం చేసినవారిని శిక్షించవచ్చు కాని నిజాయితీగల హరిజన ఆఫీసరులను అక్కడే వుంచాలని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తారా?

శ్రీ జె. చొక్కారావు :—చిన్న రైతులకు, సన్నకారు రైతులకు—హరిజనులకు కూడా ఎరువులు ఎక్కువగానే సప్లయి చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— ఈ ఎరువుల కార్డులలో వున్న అవకతవకలు అందరూ చెప్పారు. ప్రతిసారి ఏ రైతు, ఏ పైరు ఎన్ని ఎకరాలలో వేస్తున్నారో చూచి గ్రామాలలో లెక్కలు తయారుచేయాలంటారు. అది అసాధ్యం. రైతుకు మాగాణి, అరుతడి, మెట్ట అని మూడు రకాల పొలాలు ఉంటాయి. కార్డులలో యీ మూడు రకాలు నోట్ చేసి ఆ కార్డు తీసుకువెళ్లినపుడు ఏ కేటగిరికి ఎంత ఎరువు యిస్తుందో అంతా యిచ్చేటట్లుగా చేస్తే యీ వి.డి.ఓల చుట్టూ, కరణాల చుట్టూ రైతులు తిరగనక్కరలేకుండా వుంటుంది. చెరకుగాని, ప్రత్తిగాని—యీలాంటివి వున్నప్పుడు ఫస్టు కోటా యాజ్ యాజువల్ యివ్వాలి, తరువాత ఏ పైరు ఎంత వేశారో తేల్చి సెకండు కోటా ఎడిషినల్‌గా యిస్తే తహసిల్దారుల దయా దాక్షిణ్యాలు, కరణాలు, గ్రామమునసబులకు లంచాలు యిచ్చుకోడాలు, వి. డి. ఓల చుట్టూ తిరగడాలు ఉండవు. పర్మనెంటు కార్డులు తయారుచేసి కోటాలు యిచ్చే పద్ధతి ఏర్పాటు చేస్తారా?

శ్రీ జె. చొక్కారావు :—రెండవ పంటకుకూడా—మొదట 50 పర్సంటు అనేది ఎలిజిబిలిటి ప్రకారం కోర్టులలో ఎంటర్ చేసినదానినిబట్టి డైరెక్టుగా తీసుకునే ఏర్పాట్లు కూడా చేయటం జరిగింది పర్మనెంటు కార్డులు—యిది చాలా కష్టతరమైన విషయం. నీరు వచ్చిందా, వర్షం వచ్చిందా—రైతులు పైరులు వేయడం కూడా వాతావరణంమీద ఆధారపడి వుంటుంది. చెరువులలో నీరు వస్తే వరి వేయడం, నీరు రాకపోతే యింకొక పైరు వేయడం జరుగుతుంది విలేజి కమిటీలు సరిగా పనిచేయాలి. బ్లాకు మార్కెటు తగ్గితే—దొంగ లెక్కలు ఎంటర్ చేసి ఎక్స్‌ప్లాయిట్ చేయడంకూడా తగ్గుతుంది.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—ఇప్పుడు ఎరువుల సప్లయి ఎక్కువగానే ఉన్నది. కాని డిస్ట్రిబ్యూషనులో ఫాల్ట్ ఉన్నది. కార్డులమీద కాంప్లెక్సు ఎరువులు యిస్తున్నారు—డీలరు దగ్గరనుంచి తిసుకోవచ్చు. యూరియాకూడా అట్లా యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—దానివల్ల రైతులకు మేలు జరిగేటట్లు వుంటే ఆ ఏర్పాటు కూడా చేస్తాము. మొదట ఎక్స్‌ప్లాయిటేషను తగ్గాలి.

ARREST OF FERTILIZER DEALERS UNDER M.I.S.A. IN KHAMMAM TOWN

104—

* 4791 (P) Q — Sri Chekuri Kasiah: — Will the Minister for Agriculture be pleased to state :

(a) who are the fertilizer dealers airesetd from 1-1-74 to this date under Maintenance of Internal Security Act (MISA) in Khammam town;

(b) are there any complaints against the other fertilizer dealers In Khammam district;

(c) whether it is a fact that the records and account books of all fertilizers dealers are seized by the Dist. Collector, Khammam and enquiry is being conducted; and

(d) whether it is also a fact that the Dist. Collector acted partially in arresting few dealers and off some other dealers even though they are involved in black marketing?

Sri J. Vengal Rao:—(a): The following fertiliser dealers were detained from 1-1-1974 under the provisions of Maintenance of Internal Security Act 1971 in Khammam Town.

(1) Sri Pasumarthi Ramulu
(2) Sri Pasumarthi Veeraiah
} of M/s. Pasumarthi Ramulu

(3) Sri Lallkiredi Nagi Reddy
(4. Sri Guntaka Sambi Reddy
(5) Sri Pilla Chenna Krishna
(6) Sri Chillancherla Ramulu
} of M/s. Sreedhar Agencies.

(b) and (c) :There were general complaints against the fertiliser dealers in Khammam District and records of number of dealers including the above 6 persons were seized and enquiry is institute.

Clause (d): Action was taken by the District Collector under MISA only against those dealers in whose cases serious irregularities had come to notice. The question of his having acted partially does not therefore arise.

9-10 a. m.

శ్రీ సిహెచ్. కాశయ్య --వారు పెద్ద నేరం చేయడంవల్లనే మీసా క్రింద అరెస్టు చేయడం జరిగింది. వారు పిటిషన్ పెట్టుకుంటే హైకోర్టు వారు త్రోసివేశారు. ఎడ్వైజరీ బోర్డు వారు కూడా నేరం పెద్దది కనుక న్యాయం దృష్టిలో పెట్టుకుని త్రోసి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారి మీద ఎందుకు దయ దలచి వదలివేశారు? ఇటువంటి నేరం చేసిన వారిని ఎందుకు వదలివేయవలసి వచ్చింది? ఇంకా తీవ్రమైన ఆరోపణ లున్న ఫర్టిలైజర్స్ డీలర్సు మీద ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ జె. వెంగళరావు :--గౌరవ సభ్యులు చెప్పింది నిజం కాదు ఆరుగురిని అర్స్టు చేస్తే ఇద్దరిని ఎడ్వైజరీ బోర్డు వారే రిలీజ్ చేసారు. మిగతా వారిని నాలుగు నెలల తరువాత ప్రభుత్వం వదలివేసింది. వారిపై స్పెసిఫిక్ కేసులపై చర్య తీసు కుంటున్నారు.

Sri A. Sreeramulu :—This is an action under MISA. After three months, Government have ordered the release. On what grounds, did the Government order for release, because the Advisory Board also came to the conclusion that there is no need for release.

శ్రీ జె. వెంగళరావు :--ఎడ్వైజరీ బోర్డు ఆరుగురిలో ఇద్దరిని రిలీజ్ చేసారు. మిగతా వారినైనా మీసా క్రింద ప్రతికి ఉన్నంత కాలం జైలులో పెట్టడానికి లేదు. మూడు నాలుగు నెలల తరువాత వారు ఆప్లికేషన్ పెట్టుకుంటే రిలీజ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగా చేసారు.

శ్రీ ఎ. శ్రీరాములు :--ప్రతికి ఉన్నంత కాలం జైలులో ఉంచాలని ఎవరూ చెప్పరు. వారిని అరెస్టు చేసిన కారణం ఏమి? మూడు నెలల్లో ఏ మార్పులు రావడం వల్ల వారిని రిలీజ్ చేసారు?

శ్రీ జె. వెంగళరావు :--అప్పట్లో ప్రీ ట్రేడ్ ఉండేది. తరువాత ప్రభుత్వం కంట్రోలు తీసుకున్నది. వారు రిప్రజంటేషన్ పెట్టిన మీదట, బాగా బిహేవ్ చేస్తామని అన్న మీదట మూడు నెలల తరువాత రిలీజ్ చేసారు.

శ్రీ ఎమ్. ఓంకార్ :--ప్రభుత్వానికి అధికారం లేదనే సమస్య కాదు. చంప వచ్చును, ప్రతికించవచ్చును. మూడు నెలల తరువాత విడుదల చేయడానికి కారణం ఏమిటి? విప్లవ రచయితలను బెయిలు కూడా ఇవ్వకుండా జైలులో ఉంచు తున్నారు కదా. ఇంత పెద్దగా బ్లాక్ మార్కెటు చేసిన వారిపై జాలి ఎందుకు కలిగింది?

శ్రీ జె. వెంగళరావు :—విప్లవ రచయతలను మీసాక్రింద అరెస్టు చేయలేదు. మీసా క్రింద అరెస్టు చేసిన వారిని ఎక్కువ కాలం ఉంచలేము. ప్రివెన్షన్ కోసం చేసినది. ఆ పర్పస్ ఐపోగానే రిలీజ్ చేస్తారు.

శ్రీ సి. వి కె. రావు :—విడిచి పెట్టిన వారిపై ప్రభుత్వం ఏవి ఛార్జెస్ పెట్టారు ? మూడు నెలలు తరువాత అవి మాయమై పోయాయా ? ఎడ్వైజరీ బోర్డు ముందు వారు దరఖాస్తు పెట్టుకున్నారా ? వారు ఏమి సూచన చేసారు ?

శ్రీ జె. వెంగళరావు :— మీసా క్రింద ఆరుస్టు చేసిన తరువాత అన్ని కేసులు 30 రోజులు తరువాత ఎడ్వైజరీ బోర్డుకు పోతాయి. కొన్ని రిలీజ్ చేయాలి అంటారు కొన్ని ఉంచాలి అంటారు ఉంచాలని రికమెండ్ చేసిన వాటిపై కూడా కొంత కాలమైన తరువాత రిప్రెజెంటేషనును బట్టి రిలిజ్ చేసె అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగా ప్రభుత్వం రిలీజ్ చేసింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనువాసులురెడ్డి —మీసా క్రింద ఉంచవలసిదది ఒక సంవత్సరం కాలం ఎల్ల కాలంకాదు. ఎడ్వైజరీ బోర్డు కూడా నెగిటివ్ చేసిన దానిని ప్రభుత్వం ఎందుకు కన్సిడర్ చేయవలసి వచ్చింది ? ముఖ్య మంత్రి గారి స్వంత జిల్లా కావడం మూలంగా వదలివెసారా ? లేక ఏదైన వత్తిడి రావడంవల్ల వదిలివేసారా ?

శ్రీ జె. వెంగళరావు :—వత్తిడి ఏమి లేదు స్వంత జిల్లా అని కాదు రాష్ట్రం అంతా నా స్వంతమే. కొంత కాలమైన తరువాత విడుదల చేయవచ్చునని భావించి విడుదల చేసారు. స్పెసిఫిక్ వాటిపై కేసులు నడుస్తున్నాయి.

శ్రీ సిహెచ్. కాళయ్య :—మీసా క్రింద రాష్ట్రంలో ఎన్నో చోట్ల అరెస్టులు జిరుగుతున్నాయి. కలెక్టర్లు చాలా తొందరపడి అరెస్టులు చేస్తున్నట్లు అధికారం దుర్వినియోగం చేస్తున్నట్లు కనిపిస్తున్నది. స్పెసిఫిక్ కేసులు ఉన్నప్పుడు వేరే ప్రొవిజన్స్ క్రింద వారిని శిక్షించవచ్చును కదా. మీసా ప్రయోగించడం ఎందుకు ? మీసా అక్కడక్కడ దుర్వినియోగంచేయడం గమనిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—జనరల్ ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చాం ఎక్కడైనా అత్య వసర పరిస్థితులలో ప్రివెంటివ్‌గా అరెస్టు చేయడం జరుగుతుంది. అట్లా చేసినప్పుడు పది రోజుల లోపలప్రభుత్వానికి తెలియచేయాలి. ప్రభుత్వం అప్రూవ్ చేసి ఎడ్వైజరీ బోర్డుకు పంపాలి. తరువాత కూడా ప్రభుత్వం కొన్ని కేసులలో ఇంటర్‌ఫియర్ కావచ్చును

శ్రీ పి జనార్దనారెడ్డి (కమలాపూర్ —ప్రివెంటీవ్‌గా అరెస్టు చేయడం వేరు మీసా క్రింద అరెస్టు చేయడం వేరు. ప్రివెంటీవ్‌గా మీసా క్రింది అరెస్టు చేస్తామని చెప్పడం చాలా శోచనీయమైన విషయం. ఏదైనా నేరం చెస్తాడని భావించినప్పుడు ప్రివెంటీవ్‌గా అరెస్టు చేస్తే మరునాడు వదిలివేయాలి ఎరువులు బ్లాక్ మార్కెటు చెసే వారిని ప్రివెంటీవ్‌గా అరెస్టు చేస్తే తరువాత మానివేస్తాడా ?

శ్రీ జె. వెంగళరావు :—స్పెసిఫిక్ ఓ...యాలపై వేరే కేసులు నడుస్తున్నాయి. వాటికి మీసాకు సంబంధం లేదు,

NO OF UN-EMPLOYED LADY M B B S DOCTORS IN THE STATE

105—

* 4951 Q.—Smt K. Prabhavathamma (Rajampet):—Will the Minister for Health and Medical be pleased to state .

(a) how many M.B.B.S. Lady Doctors are unemployed till to-date ;

(b) what steps are being taken by the Government to absorb all these Lady Doctors into Government service ?

The Minister for Health and medical (Sri K. Rajamallu):—(a) According to the Live Registers of Employment Exchange 519 M.B.B.S, Graduates (Ladies) are on the register seeking employment.

(b) Government have proposed to take up adhoc recruitment to fill up the existing vacancies.

శ్రీమతి కె. ప్రభావతమ్మ :—ఇప్పుడు ఏ సంవత్సరం బాచ్‌ను ఎబ్‌సార్బ్ చేస్తున్నారో తెలియచేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— 1969 బాచ్‌వి.

Sri. A. Sreeramulu:—For the past 1½ year, nearly 300 vacancies are there. What steps have been taken by the Government in this regard? Has the Government issued orders filling up these vacancies?

*Sri K. Rajamallu:—We have already issued orders and depending on the seniority, the date of passing, etc. the appointments will be made. The matter is being processed.

Sri A. Sreeramulu:—He says that orders have already been issued. Again he says that the matter is being processed. What exactly is the meaning of these two different statements? If already an order has been issued, there is no process. If it is under process, the order has not been issued.

*Sri K. Rajamallu:—The process is also completed. orders have already been issued to appoint them on adhoc basis. Now it is going to take place very soon.

Sri A. Sreeramulu:—It is the Government that will have to issue final orders of postings. I see that it has not been done. If it has been done. when was it done. If not, when it is likely to do?

*Sri K Rajamallu:—I have already said that already instructions have been issued to the Department to prepare a list to fill up all the vacancies. It is under process. When sufficient number of doctors are not available, particularly the lady doctors in 1969 Batch, we will have to take from 1970 Batch also.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి నుంచి బాచ్‌వైజ్‌గా తీసుకుంటున్నారు. 1962బాచ్ తరువాత 1970 బాచ్-ఆ విధంగా ఎందుకు తీసుకోలేదు? కొన్ని వందల ఖాళీలను ఎందుకు అట్లా పెట్టుకున్నారు ? సెక్రటేరియట్ స్థాయిలో ఉన్న ఆరు సూత్రాల కమిటీ వారు ఏమైనా హర్డల్స్ క్రియేట్ చేసారా ?

*శ్రీ కె రాజమల్లు:- ఎక్కడా అడ్డం రావడంలేదు. ప్రొపెసింగ్ ఆలస్యమైన మాట నిజమే. తొందరలోనే పోస్టులు భర్తీ చేస్తారు

శ్రీఎన్. వెంకటరత్నం :-చదువుకున్న డాక్టర్లలో ఉద్యోగాలు లేవని ఆందోళన చాలాకాలంగా ఉంది. ఎన్ని కాళీలుఉన్నాయి ? ఉద్యోగాలు ఇవ్వవలసిన వారెంత మంది ఉన్నారు ?

*శ్రీ కె. రాజమల్లు :—213 ఉద్యోగాలున్నాయి. అందులో 92 ఫామిలీ ప్లానింగ్‌కు చెందినవి వాటికి ఇండియ ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇంకా ఇవ్వలేదు 121 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని చెప్పాను అందులో 21 స్త్రీలకు ఇస్తున్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :-ఆర్డర్లు ఏ రకంగా ఇస్యూ చేసారు ? ఎన్ని నెలలు పడుతుంది ?

*శ్రీ కె. రాజమల్లు :-15 రోజులక్రింద ఆర్డర్లు ఇచ్చాం.

The Committee is daily sitting to formulate the list of names.

శ్రీ సి వి. కె రావు :- 213 పోస్టులు భర్తీ చేయడానికి ఎంత కాలం పడుతుంది ?

*శ్రీ కె. రాజమల్లు :—నేను చెప్పాను తొందరలోనే ఫిలప్ చేస్తున్నామని చెప్పాను.

Sri C. V. K. Rao:—'Very soon' means, the Minister knows— days, months and years. How long will he take? 9.20 a. m.

Mr. Speaker :—You can say' not exceeding ...

Sri A. Sreeramulu:—The Minister can say 'not exceeding more than a month ...

శ్రీ బి. బసప్ప :—అధ్యక్ష, మేము కొన్ని ఆసుపత్రులకు పోయి చూసినప్పుడు అక్కడ లేడీ డాక్టర్సు గాని డాక్టర్సుగాని ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమంలో పాల్గొని ఉంటారు. అసలు వైద్య సదుపాయం లేకుండా దానిపైన డైవర్టు చేస్తున్నారు. చాలమంది రోగులు సఫర్ అౌతుంటారు. గోల చేస్తూంటారు. అందుచేత తగినంత మంది డాక్టర్లను రోగులు చూడడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు —చేస్తాం

* శ్రీ ఎం వి సుబ్బారెడ్డి :—లేడీ డాక్టర్సు లేని తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సులో నియమించడానికి ఎప్పుడు ఆలోచన చేస్తారు ? చాలమంది నిరుద్యోగులుగా ఉన్నారు ఫండ్సు ప్రొవైడు చేసి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలులో వేయవచ్చుకదా ప్రయివేటు డాక్టర్సు మేల్స్ ఉన్నారు లేడీస్ ప్రాక్టీస్ సెటప్ చేయడ లేదు. తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్‌లో వేయడానికి ఏర్పాటు చేస్తున్నారా ?

*శ్రీ కె. రాజమల్లు :—ఏర్పాటు చేస్తున్నాం నెలలోపల లేడీ డాక్టర్సు ఎక్కడెక్కడ వెకెన్సీస్ ఉన్నాయో అక్కడ ఫిలప్ చేస్తాం.

శ్రీ ఎ. శ్రీరాములు :—మంత్రి గారు ఏదో కమిటీ వేయాలని ఆలోచిస్తున్నట్లుంది. అక్కడ మాల్ ప్రాక్టీసెస్ విషయం కూడా పరిశీలిస్తారా? కమిటీ మెంబర్సు ఎన్ని రోజులలో ఆలోచన చేస్తారు?

శ్రీ కె. రాజమల్లు :—మాల్ ప్రాక్టీస్ గురించి కంప్లయింట్ నా దృష్టికి తెస్తే we will take very serious action. There is no question of sparing anybody, let him be the officer or any other man. 2) Health Secretary Director of Medical Services Deputy Secretary and Chief Secretary are the members of the Committee.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—తాలూకా—వైస్ లేడీ డాక్టర్సు ప్రతి హాస్పిటల్ లోను ఉన్నారా? ఎల్లారెడ్డిలో లేడీ డాక్టరు లేరని, సంవత్సరం నుంచి చెబుతున్నా, యింతవరకు లేడీ డాక్టరును వేయలేదు. ఎప్పుడు వేస్తారు?

శ్రీ కె. రాజమల్లు :—చెప్పాను. ఎక్కడెక్కడ పోస్టు ఉన్నవో అక్కడ ఫిల్ అప్ చేస్తాము.

AMENDMENTS TO ANDHRA INAM ABOLITION ACT

106—

*4792 (S) Q—Sri P. Sreenivasul Naidu:— Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Revenue Board has urged the Government to bring certain amendments to Andhra Inam Abolition Act so as to keep control over Communal and Poramboke lands in Inam village as in case of Zamindaris; and

(b) if so, when the Government will bring the amendment into force?

The Minister for Revenue, (Sri P. Narasa Reddy):—(a) Yes Sir.

(b) The Government have decided to undertake legislation for amending the act. The Bill is under preparation.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అధ్యక్ష, 1957 లో ఈ ఈనాముల రద్దు చట్టం తయారైనది. ఇంతవరకు ఎందుకు ఇంప్లిమెంటేషను కాలేదంటే అనేక ఈనాం విలేజెస్‌ను ఇటీవల సుప్రీం కోర్టు కొన్ని పెటిషన్సును స్ట్రయిక్ డౌన్ చేసిన విషయం యదార్థమా? ఏ పెటిషన్సు స్ట్రయిక్ డౌన్ చేసినది? ఎటువంటి పెటిషను తీసుకు రాబోతున్నది?

*Sri P. Narsa Reddi:—The judgment of the Supreme Court is not with me. But the amendments now being proposed in the Act are:

(a) in cases were the tenants have considerably possessed the occupancy rights in ryotwari and zamindary villages, the provision in the Act relating to inams and inam villages will apply to them.

(b) where certificates whose occupants, under the name of tenants in inam lands are in possession of ryotwari land, suitable pro-

vision shall be included for cancellation and rejection of patta in all such cases.

(c) vesting the communal lands in the Government.

(d) conferring the power of revision on the Board of Revenue in order to enable it to rectify mistakes.

(e) confirment of ryotwari pattas or alienees of any inams where the alienees purchased the lands for valuable consideration even though such alienation was illegal.

Sri G. Rajaram:—Sir, it is true that the power position has been, and continues to be critical in the State because of very poor rains in the Machkund catchment area during the last monsoon and the consequent low level of the lake. As against the full storage capacity of 34 T. M. C.of Machkund resevoir the present storage is hardly 5 T.M.C. i.e., less than 1/6 of the full storage capacity. Last year this time it was 9.1 T.M.C.. Last year this time, Balimela Machkund and Upper Sileru hydel systems were given us 315 M.W. and 4.7 millions units per day. Right now we are able to get hardly 150 M.W and only. 94million units per day. During this time last year were borrowing about 2. 59 million units from Balimela. But this year the support from Balimela is negligible. In spite of this every attempt is being made by Andhra Pradesh State Electricity Board by keeping all the thermal units running at the peak of their capacity to meet the agricultural loads without restriction. So for as the quantum of energy is concerned, because of the limited capacity to meet the peak loads, particularly because of the non-availability of power from Machkund, Balimela and Upper Sileru hydel systems, on appeal has been made to the agricultural consumers in all the districts to cooperate with the Board in meeting their full requirements, by agreeing to a system of roster by which every agricultural consumer will have the benfit of proper voltage and the required quantum of energy without the need for load shedding. The roaster system does not prevent the agricultural consumers from drawing the required quantum of energy while it may result in some inconvenience to the consumers because they are required to use energy during specified periods only. The field offiers have been asked to take into account the needs of agricultural consumers in any particular area beyond the specified hours and make the need adjustments in the roster When there is general power shortage not only in the State but in the country as a whole, all consumers will have to extend their full cooperation in meating shortages by drawing the supply without overloading the system in regard to its capacity.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్ష, ఈ సంవత్సరం మనకు అధికంగా 110 మెగా వాట్సువి రెండు యూనిట్సు కొత్త గూడెంలో ప్రారంభించాము. ఇన్ని చేసుకున్నా వ్యవసాయదారులకు ఇవ్వమని అనడం న్యాయం ఉండదేమో. పరిశ్రమలకు కూడా అదే పని చేసారు విద్యుచ్ఛక్తి ఉండి కూడా వారికి సీలింగు పెట్టి ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టం లేకుండా చేయడానికి, కొంచము లాభం చూపించేదానికి ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయదారులకు, పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి ఉండి కూడా కట్ విధించారు అనే అపోహను తొలగించుకోనడానికి మీరు ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు ?

శ్రీ జి. రాజారాం :—220 మెగా వాట్సు థర్మల్ పవర్ యాడ్ అయిన మాట వాస్తవం మన ఇన్‌స్టాల్డు కెపాసిటికి. పాల్వంచ, కొత్తగూడెంలో 2 యూనిట్సు యాడ్ అయినవి. ఇంకా అవి స్టెబిలైజు కాలేదు. అప్పుడప్పుడు బ్రేక్ డౌన్సు వస్తున్నాయి. దానికి బదులు 265 మెగావాట్సు జల విద్యుచ్ఛక్తి మనకు పూర్తిగా పోయిందని మనవిచేసాను. 220 మెగావాట్స్ థర్మల్ పవర్ యాడ్ అయితే, 260 మెగవాట్స్ జలవిద్యుచ్ఛక్తి పూర్తిగా పోయిందని మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి బోర్డు తరపునగాని, ప్రభుత్వం తరపునగాని మనం విద్యుచ్ఛక్తి ఇంకొక స్టేటుకు అమ్మే పరిస్థితి లేదు. We are not able to send even one M. W. to any other State, nor the other States are in a position to send. Therefore the question of selling power from the State to other State does not arise. Only we are supplying power to two industries in Tamilnadu for our own requirements because the Board requires a lot of tyres and tubes for transport to our projects, తమిళనాడు గవర్నమెంట్ టైర్స్‌ట్యూబ్స్ ఫ్యాక్టరీకి 3 పర్సంట్ విద్యుత్‌కోత విధించినందువల్ల మనకు రావలసిన టైర్స్ ట్యూబ్స్ కొరత ఏర్పడింది అందువల్ల మనం వాటికొరకు పవర్ ఇస్తున్నాము. మనం ఇస్తున్న పవర్‌తో ఎన్ని టైర్స్ ట్యూబ్స్ మేనిఫేక్చర్ అవుతున్నవో అవి మన రాష్ట్రానికి వస్తున్నవి. అంతేగాని మనం పవర్ అమ్మటం లేదు. ఇపుడు మనం చాలా క్రిటికల్ పొజిషన్‌లో ఉన్నాము. ఈ 220 మెగావాట్స్‌కూడ గత 8 రోజులనుండి పని చేయటం లేదు. We are doing our level best to rectify our defects, We hope to commission one. అందువలన మన గౌరవసభ్యులు, రైతులు, కన్‌జూమర్స్ అందరూ వచ్చే మూడు నాలుగు మాసాలవరకు మళ్లీ మాన్‌సూన్ వరకు కోఆపరేట్ చేయకపోతే అసలు సిస్టమే ప్రమాదానికి గురిఅవుతుందని మనవి చేస్తున్నాను. Under great stress and strain the Department is working to the full capacity,

re ; FALL IN PRICE OF COTTON,

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్ష, మన రాష్ట్రంలో ప్రత్తి ఉత్పత్తి ప్రారంభమై నాలుగు సంవత్సరాలు అయినది. ఇపుడు మమ్మరంగా ప్రత్తిఉత్పత్తిమన రాష్ట్రంలో జరుగుతున్నది. మన గవర్నమెంట్ అంచనాప్రకారం ఇప్పటికి నాలుగు లక్షల బేళ్ల ప్రత్తి అమ్మకం కాకుండా మార్కెట్‌లోఉంది పోయిన సంవత్సరం ఇటువంటి పరిస్థితి వస్తే, రైతులు ఆందోళన చేస్తేసెంట్రల్‌గవర్నమెంట్‌వారు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిని మార్కెట్‌లోకి పంపించి రైతులను రక్షించారు. పోయినసంవత్సరం కాటన్ కార్పొరేషన్‌ఆఫ్ ఇండియా వారు మార్కెటులోకి వచ్చిన తర్వాత ప్రత్తి ధర 500 రు. లకు రైతులకు గిట్టుబాటు అయినది. ఆ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం ప్రత్తి ఉత్పత్తికి ఖర్చు చాలా ఎక్కువ అయినది. ఈనాడు ప్రత్తికి మార్కెట్ లేదు. 350. 375 రు. లా కంటె మించి మార్కెట్ ఏమీ పలకటంలేదు. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. 27-12-74 న గుంటూరులో ప్రత్తి ఉత్పత్తిదారుల మహాసభ జరిగింది. దానికి కేంద్ర మంత్రులు

రఘురామయ్యగారు ఇతర మంత్రులు, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖామంత్రిగారు హాజరై, ఆ కాన్‌ఫరెన్స్‌లో పార్టిసిపేట్ చేశారు. రైతులకు కావలసిన హామీలు ఇచ్చారు. ఈ సంవత్సరం కూడ మీకు రక్షణ ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ కాన్‌ఫరెన్స్ జరిగి నెల అయినదో, లేదో-25 కోట్లు పాకిస్తాన్ నుండి ప్రత్తి కొనుగోలుకు మన కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌లో ఒక అగ్రిమెంటుకు వచ్చింది గత రెండు సంవత్సరాలనుండి సూడాన్ నుండి యీజిప్టు నుండి ప్రత్తి దిగుమతి చేసుకొంటున్నారు. ఇపుడు దానిని ఆపివేశారుగాని పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకొనటానికి ఎగ్రిమెంట్ చేసుకొన్నారు. 4-2-75 న చిలకలూరిపేటలో మరొక కాన్‌ఫరెన్స్ జరిగింది. దానికి షిండేగారు, రఘురామయ్యగారు, వచ్చారు. అందులో మన శాసనసభ్యులు కూడ పాల్గొన్నారు. అక్కడ వారిద్దరూ కూడ హామీ ఇచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను మార్కెట్‌లోకి తీసుకువస్తాము. ఈ సంవత్సరం రైతులు భయపడవలసిన అవసరంలేదు-అని వారు అక్కడ రైతులకు హామీ ఇచ్చారు. ఆ కాన్‌ఫరెన్సులో మన వ్యవసాయ శాఖామాత్యులు కూడ పార్టిసిపేట్ చేశారు. మరునాడు పత్రికలలో ఆ విధంగా రఘురామయ్యగారి స్టేట్‌మెంట్ వచ్చింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు మార్కెట్‌లోకి వస్తారు మీరు భయపడనక్కరలేదు అని కాన్‌ఫరెన్సులో షిండేగారు హామీ ఇచ్చినట్లు పత్రికలలో పొగాకు ఉత్పత్తిదారుల అధ్యక్షుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే షిండేగారు ఢిల్లీ వెడుతూ హైదరాబాదు వచ్చి- 6-2-75 న వారు ఇక్కడ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. గుంటూరు జిల్లాలో పండే ప్రత్తి కొనటానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్కెట్‌లోకి రాదు, అది కొనుగోలు చేయదు-అని స్టేట్‌మెంట్ ఇచ్చారు, దాంతో రైతులకు ఆందోళన ఎక్కువ అయినది. వారు ఢిల్లీ వెళ్లిన తర్వాత 8-2-75 న ఫోరమ్ ఫర్ కమర్షియల్ క్రాప్స్‌వారు-తమ కాన్‌ఫరెన్స్‌లో-కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు మార్కెట్‌లోకివచ్చి ప్రత్తి కొనుగోలు చేయాలని అడిగాము-అని అభిప్రాయం వ్యక్తం చేయటం జరిగింది. ఆ ఫోరమ్‌లో సుబ్రహ్మణ్యంగారు ఉన్నారు, షిండేగారు ఉన్నారు, వి. బి. రాజుగారు ఉన్నారు. ఈ విషయంలో ఎవరికి వారు భిన్నమైన అభిప్రాయాలు చెబుతూ ఉన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావాలు మార్కెట్‌లోకి రావలసిన అవసరం ఎందుకు ఉన్నదంటే-యీ కాటన్ వేరే వర్తకులు కొనేటటువంటి అస్కారం లేదు. ఈ కాటన్ ఉపయోగించే నూలు మిల్లులు అన్నీ బొంబాయిలో ఉన్నాయి. ఈ కాటన్ అంతా బొంబాయినుండి వచ్చే వర్తకులు కొనాలి తప్ప ఇక్కడ వర్తకులు కొని చేసేది లేదు. అందుచేత మనం బొంబాయి మార్కెట్‌మీద ఆధారపడవలసిన ఆవశ్యకత ఉంది అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు తమకు 200 కోట్ల రు.లు ఇస్తేగాని మేము మార్కెట్‌లోకి రాలేమని అంటున్నారు. కాటన్ కార్పొరేషన్‌వారు ఇంకొక షరతు పెట్టారు. మీరు కాటన్‌యార్డ్సు పెట్టి రేట్ కంట్రోలు చేస్తే మేము ఫీల్డులోకి వస్తామని కార్పొరేషన్‌వారు చెప్పారు. రఘురామయ్య గారు, షిండేగారు ముందు-కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు ఫీల్డులోకి వచ్చి మార్కెట్‌లోకి వచ్చి కొంటారని చెప్పారు. తర్వాత ఆ కార్పొరేషన్‌వారు ఫీల్డులోకి

రారు అని-భిన్నమైన ప్రకటన చేయటంతోటి రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రతి కొనుగోలు చేసేది సెంట్రల్ గవర్నమెంట్ అయినప్పటికి-యీ విషయంలోమన స్టేటు గవర్నమెంటు ఏమి చేయబోతున్నది? గత సంవత్సరం కూడ మన స్టేటు గవర్నమెంట్ చాలా కృషి చేసి సెంట్రల్ గవర్నమెంటుపై వత్తిడి చేసి కాటన్ కార్పొరేషన్ మార్కెట్‌లోకి వచ్చేటట్లు చేశారు, ఈ సంవత్సరం కూడ అట్లాగే చేస్తామని హామీ ఇచ్చారుగాని-ఆయట చెప్పారుగాని-మన మంత్రులు ఇక్కడ హౌస్‌లో అందుకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇవాళ ప్రతి ఉత్పత్తిదారులు చాలా అందోళన చెందుతున్నారు. రేపు 13న తేదీన వారు ఇక్కడకువచ్చి ప్రదర్శనలు చేయబోతున్నారు. ఈ సంవత్సరం ప్రత్తిపండించటానికి రైతులు ఎంత బాధపడ్డారో తమకు తెలియందికాదు. వారికి సరైన విత్తనాలు దొరకలేదు. మైసూరు రాష్ట్రానికి వెళ్ళి బ్లాక్‌లో వరలక్ష్మి విత్తనాలు తీసుకువచ్చి వేశారు. వారికి ఫర్టిలైజర్స్ సరిగా దొరకలేదు. పెస్టిసైడ్స్ సరిగా దొరకలేదు. నీరు సరిగా దొరకలేదు ఇన్ని బాధలు పడి రైతు పండించుకొంటే-ఆ ప్రత్తికి మార్కెట్ లేదు. దానిని కొనుగోలు చేయించవలసిన బాధ్యత మన గవర్నమెంట్‌పై ఉంది. మన గవర్నమెంట్-కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని ఏర్పాటుచేసి కొనగలిగితే మంచిదే. అప్పుడు మనం సెంటర్‌మీద ఆధారపడవలసిన అవసరం లేదు. అట్లా కొనగలిగితే మంచిదే. అదిలేకపోతే మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్‌ను వత్తిడిచేసి, అభ్యర్థించి, యీ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ మార్కెట్‌లోకి వచ్చి కొనుగోలు చేసేటట్లు చేయాలని కోరుతున్నాను. లేకపోతే రైతులకు చాలా ఇబ్బంది అవుతుంది. గుంటూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో ఈ విధంగా ప్రత్తిపండించిన రైతులు ఎక్కువ ఉన్నారు. వారందరు బాధపడే పరిస్థితి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నారు? ప్రభుత్వంయొక్క పాలసీ ఏమిటి? మంత్రిగారు నిర్దుష్టంగా ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :-ఆధ్యక్ష, గత సంవత్సరంతో పోల్చి చూసినపుడు ఈ వర్తమాన సంవత్సరములో ప్రత్తి ధరలు కొంతవరకు తగ్గుముఖము పట్టినమాట వాస్తవమే. ఈ ప్రత్తి ధరలు తగ్గుముఖము పట్టటానికి కారణము-ప్రత్తి ఉత్పత్తి బాగా పెరగటము, ప్రత్తి ఉత్పత్తి చేసే భూమి బాగా విస్తీర్ణము చెందటము, వాణిజ్య బ్యాంకుల పరపతిపైన మన గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు నిర్భంధాలు విధించటం ఈ ఉత్పత్తులను బాగా వాడుకొనే ఇండస్ట్రియల్స్‌పైన తమిళనాడు ప్రభుత్వము, గుజరాతు ప్రభుత్వము పవర్ కట్ విధించటము-కారణము అని అనుకొంటున్నాను. అందువల్ల ఈ తగ్గుదల అన్నది మన ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా మొత్తము భారతదేశంలోనే ప్రత్తి ధరలు తగ్గుముఖము పట్టినట్లు మనము చూస్తున్నాము. ఈ పరిస్థితిని గమనించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 8-11-74 నాడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా వారి ప్రతినిధులను, స్టేట్ క్రెడింగ్ కార్పొరేషన్‌వారి ప్రతినిధులను, కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రతినిధులను సమావేశపరచి ఈ పరిస్థితులను దృష్టికి తెచ్చి వెంటనే మార్కెట్‌లో ప్రవేశించి రైతులు ఎదుర్కొంటున్న యిబ్బందులను తొలగించవలసిందిగా వారిని కోరడం జరిగింది. ఆ సమావేశంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ యిండియావారు రెగ్యులేటెడ్ మార్కెట్

విధానాన్ని ప్రవేశ పెట్టినట్లయితే, మేము తుడిగా తీసుకొనే ఈ కొనుగోలు పాలసి విధానాన్ని అనుసరించి మార్కెట్‌లో ప్రవేశిస్తాము అని వారు చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా గుంటూరులో ఉండే ప్రత్తి మార్కెట్ యార్డు 23-1-75 నాడు క్రమబద్ధం చేయడం జరిగింది. కార్యక్రమాన్ని కూడ ప్రారంభించడం జరిగింది. అంతేకాదు. అక్కడ ఆక్షన్ ప్లాట్‌ఫారమ్స్, స్టోరేజ్‌గోదామ్స్, రెట్ రెస్టు హౌస్, మంచినీటి వసతులు, యింటర్నల్ రోడ్స్, ఇన్సూరెన్స్ ఫెసిలిటీస్ వగైరా కల్పించబడినాయి. ఇన్ని కల్పించినప్పటికి మధ్య దళారీలు మార్కెట్ యార్డులో వారికి ప్రవేశం దొరకలేదని, వారు ఆర్జించే లాభాలు దెబ్బతిన్నాయని మార్కెట్ యార్డులో కొనుగోలు వ్యాపారం జరపకుండా రైతులకు అడ్డంకులు కలిగించడం, ఆందోళన లేవదీయడం జరిగింది. ఉత్పత్తిదారులను, కొనుగోలుదారులను వారి ఆందోళనను మన్నించకపోయినట్లయితే వారు తీవ్రమైన పరిణామాలకు గురికాగలరని బెదరించడం జరిగింది. దాని పరిణామంగా ధరలు మరింత తగ్గిపోవడం సంభవిస్తున్నది. మిత్రులు వెంకటరత్నంగారు, తదితర శాసన సభ్యులు, మధ్య దళారీలు, బ్రోకర్స్ వీరు అక్రమ ఆర్జనను పొందడానికి లేవదీసిన దుర్మార్గాన్ని అరికట్టడానికి పూనుకొన్నట్లయితే కొంతవరకైనా మార్కెట్‌లో మనం చూస్తున్న మాంద్యాన్ని తగ్గించడానికి వీలు ఉంటుంది అన్నారు. 4-2-1975 నాడు చిలకలూరిపేటలో ప్రత్తి ఉత్పత్తిదారులకు, పొగాకు ఉత్పత్తిదారులకు ఒక సమావేశాన్ని జరిపి వారి సమస్యలను చర్చించిన మాట వాస్తవం. పెద్దలుసింధేగారు, రఘురామయ్యగారు ఏవో వాగ్దానాలు చేసినారని మిత్రులు చెప్పినారు, అది మాత్రం స్టేట్ ప్రభుత్వానికి వ్రాత మూలకంగా అందలేదు. మొత్తానికి స్టేట్ గవర్నమెంట్‌వారు ప్రత్తి ఉత్పత్తిదారులు, ఈ నాడు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి నవంబరు మొదటి వారం నుంచి కృషి చేయడం జరుగుతున్నది. ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ యిండియాతో అన్ని విధాల ప్రయత్నం చేసి కాటన్ కార్పొరేషన్ వారిని మార్కెట్‌లోకి వచ్చి రైతులకు ఈ నాడు ఉన్న యిబ్బందులను తొలగించవలసిందని యిదివరకు కోరినాము. తిరిగి కోరడం జరుగుతుంది. ఈ సందర్భంగా యింతకంటె ఎక్కువ ప్రభుత్వ పక్షంగా చెప్పగలిగింది ఏమి లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—నేను రూల్ 341 లో రెయిజ్ చేసిన క్వశ్చన్ వేరు. వారు చెప్పిన సమాధానం వేరు. కాటన్ యార్డు లాభమా నష్టమా అనేది వేరే సమస్య. ఇది అవసరంగా తీసుకొని అదేదో సమాధానం చెప్పినట్లుగా తెలుస్తున్నది. ఈ నాడు మార్కెట్ లేదు అనేది మంత్రిగారు ఒప్పుకుంటున్న సంగతే. మార్కెట్ లేనందుకు ప్రభుత్వంవారు తీసుకుంటున్న చర్యలు ఏమిటి అని అడిగితే మార్కెట్ యార్డ్ గురించి లాభనష్టాల గురించి చెప్పారు. మార్కెట్ యార్డు అక్కరలేదని రైతులంతా కలిసి ఆందోళన చేస్తున్నారు. జిల్లా పరిషత్ కూడ అక్కరలేదని చెపుతున్నది. కమిషన్ ఏజెంట్స్ చేస్తున్నారని అపార్థం చెప్పారు. ఈ నాడు గుంటూరు మార్కెట్ యార్డుకు చైర్మన్ కమీషన్ ఏజంట్. కమీషన్ ఏజంట్ ఎట్లా ఆందోళన చేస్తాడు? అది పరస్పర విరుద్ధం. అది వదలి పెట్టండి. కాటన్ రేట్ గురించి ఈ ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది? ఢిల్లీ నుంచి వచ్చిన దానిలో కూడ వారంతా యాక్సెప్ట్ చేసారు. తత్ఫలితంగా గత

సంవత్సరం పొడుగు పింజ ప్రతి క్వింటాల్ 500 రూపాయిల ధర యున్నది ఈ సంవత్సరం 370 రూపాయలు పత పోయించనేది సెంట్రల్ గవర్నమెంటు కూడ యాక్సెప్టు చేస్తున్నది. కోఆపరేటివ్ సొసైటీస్ వారందరిని ఫీల్డులోకి రమ్మనమని ఆభ్యర్థన చేసామని అంటున్నారు. చేస్తే యింతవరకు ఎవరైనా వచ్చారా? వచ్చి నందువల్ల ఫలితం ఏమిటి? ధర పెరిగిందా? ఏ ధర యిస్తారు? ప్రభుత్వం యొక్క పాలసి ఏమిటి? అంటే దానికి నిర్దిష్టమైన సమాధానం రాలేదు. బహుశః తమరు కూడ కాటిన్‌పై అయి ఉండరు. సరైన సమాధానం చెప్పించండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—రెగ్యులేటెడ్ మార్కెట్‌నుపని చేయనివ్వడంలేదు రెగ్యులేటెడ్ మార్కెట్స్ తమ కార్యకలాపాలను నిర్విఘ్నంగా నిర్వహించుకొట్టయితే తప్పనిసరిగా ధర కొంతవరకు స్థిరీకరించడానికి అవకాశం ఉంటుంది రెగ్యులేటెడ్ మార్కెట్స్ నిర్విఘ్నంగా జరిగేటందుకు మధ్య దళారీలు లేవనెత్తిన ఈ సందేహమును అరికట్టడానికి తోడ్పడవలసిందిగా తిరిగి వారిని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :—కాటన్ కార్పొరేషన్ మార్కెట్‌లోకి రాలేదనేది కొన్ని పత్రికలలో వచ్చినటువంటిది సింధేగారు చెప్పలేదు. అది వారు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఎప్పుడు వస్తుంది? హామి యిప్పించండి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఆ కాన్‌ఫరెన్స్‌కు అగ్రికల్చర్ మినిష్టర్‌గారు వెళ్లారు. వ్రాత పూర్వకంగా రాలేదు అంటారు. వ్రాత పూర్వకంగా ఎట్లా వస్తుంది?

Mr. Speaker :—Whatever it is, to the question you have raised he has answered to the best of his capacity. I cannot do anything else.

శ్రీ ఎన్ వెంకటరత్నం :—ఉన్న నిజం చెప్పమనండి. సింధేగారు ప్రామిస్ చేశారు. రఘురామయ్యగారు ప్రామిస్ చేశారు అది సభలో జరిగింది దానికి మంత్రిగారు వెళ్లారు. శాసనసభ్యులు వెళ్లారు. హామి యిస్తారా? ఇప్పుడైనా సెంట్రల్ గవర్నమెంట్ మీద ఒత్తిడి తీసుకొవచ్చి కార్పొరేషన్ వచ్చేటట్లు చూస్తారా?

Mr Speaker :—That portion is not denied by them.

Calling attention to Matters of Urgent Public Importance.

re: Call attention discriminate leavy and collection of paddy in Srikakulam district.

Sri Ch. Parasurama Naidu:—Sir, this motion is intended to call the attention of the Government to the very serious situation that is now prevailing in Srikakulam district by way of these levy operations. శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు పడలేదు. పంటలు పడలేదనే

విషయం చెప్పినప్పుడు రెవిన్యూ మినిష్టర్ గారు వచ్చారు. వారి తాలూకు ఉద్యోగస్తులు వచ్చారు. చూశారు ముఖ్యమంత్రిగారు వచ్చారు, చూశారు. ఈ పరిస్థితి అంతా చూసి 15 లక్షల రూపాయలు కరువు పనుల నిమిత్తం యిచ్చారు. ఆటువంటి పరిస్థితిలో ఈ నాడు లెవి ఆపరేషన్స్ అనేవి ఎంత సివియర్‌గా జరగాలో అంత సివియర్‌గా జరుగుతున్నవి. అసలే పంట పోయిందనే విషయంలో లెక్కలు కూడ వ్రాశారు. సాగుబడి లెక్కల ప్రకారము ఎంతో లక్కువ పంట పండింది. నాలుగణాల పంట, 5 అణాల పంట, మూడు అణాల పంట పండింది. అటువంటి వారందరిని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరికీ ఈ లెవి రిక్విజిషన్ యిచ్చారు, మామూలుగా పంట పండిందనే సమయంలో ఏవిధంగానయితే నోటీసులు యిస్తారో ఆలాగే యీ రైతులను కూడా విడిచిపెట్టకుండా నోటీసులు యివ్వడం ఒక సాధారణ 10-40 a. m.
కార్యక్రమం అయిపోయింది. ఆ విధంగా జరిపిన పిమ్మట మేము చెప్పుకుంటే-మంత్రిగారు కానివ్వండి, ముఖ్యమంత్రిగారు కానివ్వండి, రెవిన్యూ శాఖామంత్రిగారు కానివ్వండి, వారంతా కూడా ఏమంటారంటే—'ఏమయ్యా, పండిన దగ్గరగదా పుచ్చుకునేది, పండని దగ్గర పుచ్చుకోరుగదా, మీకెందుకు బాధ, అని అంటున్నారు. అక్కడనే చిక్కు వుంది పండినవాడిదగ్గర పుచ్చుకుంటామంటారు. కాని ఎప్పుడుకూడా ఎక్కడా ఉద్యోగులు పండలేదు కాబట్టి పుచ్చుకోవడంలేదు, పండకపోయినా పుచ్చుకుంటామని చెప్పరు. అట్లా చెప్పే తెలివితక్కువ ఉద్యోగులెవరూ వుండరు. మంత్రిగారు మా కళ్లు తుడుస్తారు—పండనివాడిదగ్గర పుచ్చుకోమగదా, పుచ్చుకునేది పండినవాడిదగ్గరనుంచేగదా, మీకెందుకు బాధ అంటారు. పండినవాడు, పండనివాడు అనేదేలేదు మా జిల్లాలో, మొత్తంమీద పంట అంతా పోయిందని మనవిచేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో కొంత ఆలస్యంగా ఉభాలు అవుతాయిగాని, మా జిల్లాలో అలా కాదు. జులై నెలలో ఉభాలు జరుగుతాయి. అటువంటిది ఆగస్టు నెలవరకు వర్షాలులేవు. విత్తనాలు కూడా రాని పరిస్థితులున్నాయి. ఇక్కడ సివిల్ సప్లయిస్ మినిస్టరుగారొక స్టేట్‌మెంట్ పెట్టారు. ఈ స్టేట్‌మెంట్ శ్రీకాకుళం జిల్లాను నిందించడంతో మొదలు పెట్టారు. 'Unfortunately, Srikakulam has a very bad tradition in the procurement..'' అనంతపురం జిల్లా క్రెడిట్ ఎట్లావుందోగాని, మా జిల్లాను యింత అన్యాయంగా దూషించడం వారికి కూడదని నేను బహిరంగంగా శాసన సభలో మనవిజేస్తున్నాను. మా అంత తగు మనుషులెవరున్నారు, ఇంక యీ సిస్టమ్ గురించి మనవిజేస్తాను. రెండున్నర ఎకరాల వరకు లెవీ లేదన్నారు, రెండున్నర నుంచి అయిదెకరాల వరకు వన్ క్వింటాల్ అన్నారు. ఇక్కడొక చిత్రం వుంది. మూడు క్వింటాల్స్ లోపల పంట అయితే లెవీ వుండదు. ఒక ఏకరానికి అని ఇందులో వుంది అయితే ఎకరానికి అయిదు క్వింటాల్సు కూడా లెవీ యిచ్చుకోమని థర్డ్ ఐటమ్‌లో వారు మెన్షన్ చేశారు, అందుచేత, ఒక పొలంలో నాలుగు క్వింటాల్స్ పండితే వాడు అయిదు క్వింటాల్స్ యివ్వాలని యీ రూలు చెబుతున్నది. ఇంతకంటె అద్భుతం మరెక్కడా ఉండదు. ఆఫీసర్సు చూడకపోయినా, మంత్రిగారయినా యీ విషయం చూసుకోవద్దా ? అందుచేత యీ రూలు అబ్సర్డు ఆన్ ది ఫేస్ ఆఫ్ ఇట్. ఇంక అసలు ఎన్ని క్వింటాల్స్ పండుతుందని మీ ఎస్టిమేషన్ ?

రిజిస్టరుపై మూడణాలు అని వుంటే అక్కడకు వెళ్లి అయిదణాలని రాసుకొన్నారు యీ ఉద్యోగులు. ఈ ఎస్టిమేషన్స్ ఎలా వేయడం, ప్రజల బాధలు ఎలా ఉద్యోగుల నుంచి తీర్చడం ?

ఇంక, పార్వతీపురం, శ్రీకాకుళం, చిపురుపల్లి, పాలకొండ తాలూకాలలో ఎక్కువ పంట పండిందని చెబుతున్నారు. ఈ మూడు క్వింటాల్స్ గురించి ఉదాహరణంగా-ముఖ్యమంత్రిగారికి యిచ్చిన పెటిషన్‌లో నుండి కొద్ది భాగం నేను హౌస్ వారి దృష్టికి తీసుకువస్తాను. మూడు క్వింటాల్స్‌కంటే ఎక్కువ పండినవారు యీ లెవీ యిచ్చుకోవాలి అంటే, రైతు అనే వాడికి కుటుంబం వుంది, వాడికి పండేది మూడు క్వింటాల్స్ అయితే-ఖర్చు మాత్రం ఆవగింజంత కూడా తగ్గదు వాడుయిచ్చే మంగలి జీతం తగ్గుతుందా, కంబారి జీతం తగ్గుతుందా, కమ్మరి, చాకలి ఎవరి జీతాలు తగ్గుతాయి ? కూలీలకు యివ్వవలసిన కూలి తగ్గుతుందా ? వాడు యివ్వవలసినదంతా కూడా కంపల్సరీ, అందులో ఏమీ తగ్గదు వాడు 15 క్వింటాల్స్ పండించినా, 6 క్వింటాల్స్ పండించినా యీ ఖర్చు అంతా తప్పనిసరి. మరి సంవత్సరమంతా గ్రాసం మాటేమిటి ? వచ్చే ఏడాదికి విత్తనం మాటేమిటి? ఈ మూడు క్వింటాల్స్ అని పెట్టినది-ఆర్టిఫిషియల్, అర్బిట్రరీ, ఇంపోజింగ్, ఇర్రెషనల్-అని మనవి జేస్తున్నాను బాగా పండితే మంచిదే, బాగా పండితే దేశానికి, ప్రజలకు వేదవారి అవసరాలకొరకు తప్పక యిచ్చి తీరాలి. రైతు చేసిన శాక్రిఫైస్‌కు మించిన శాక్రిఫైస్ దేశంలో ఎవరూ చెయ్యలేదు. వారు అన్నదాతలుగా వ్యవహరిస్తున్నారు. అయితే, వారికి తిండికి కూడా లేకుండా తీసుకోవడం మాత్రం ధర్మం కాదు, న్యాయం కాదు అని మనవి జేస్తున్నాను. ఎటువంటి హరాస్‌మెంట్ లేదని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చేశారు, కాని, మాకు తెలుసు, నేను అనేక ఉదాహరణలు యివ్వగలను. 9 ఎకరాల భూమి గలిగిన ఒక మనిషి వున్నాడు, అతను 24 క్వింటాల్స్ యిస్తే, పెక్కలి సబ్-కలెక్టరు వెళ్ళి 75 క్వింటాల్స్ పట్టుకొచ్చాడు-రోడ్డుమీద మూడు రోజులు విడిచిపెట్టి యిటువంటి ఉదాహరణలు అనేకం వున్నాయి. అందుచేత, శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి యీ లెవీ ఆపరేషన్స్ నస్పెండు చేయడం చాలా అవసరమని మనవి జేస్తున్నాను. అనవసరంగా అన్-పాప్యులర్ కావడం తప్ప మరేమీ లేదు. ఇంక, అక్కడ అప్పుడే బేరాలు జరిగిపోతున్నాయి. నోటీసులు యిచ్చారు, గ్రామాలకు వెడుతున్నారు. మీ ఊరిలో 300 బస్తాలు కావాలి. మేమ్లు దానితో సరిపెట్టుకోవాలంటే నువ్వు వెయ్యి రూపాయలు యిచ్చుకోవాలి-'ఎత్తండి, దండండి, అనేవిధంగా వ్యవహారం జరుగుతున్నది. మేము 18 మంది కాసన సభ్యులము ఒక్కరు కూడా భేదాభిప్రాయం లేకుండా, ఏకగ్రీవంగా ఆరు మాసాలమంచి చెప్పుకుంటుంటే మంత్రిగారికి లెక్కలేదు ; ఉద్యోగులు చెప్పిందేవారికి న్యాయమా ? ఇదీ డెమొక్రటిక్ ప్రిన్సిపుల్‌కి వ్యతిరేకం కాదా? మేము చెబుతున్నప్పటికి ఈ విధంగా చేయడం చాలా దారుణం. దీనిని వుపసంహరించు కోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

re: Indiscriminate levy and collection of paddy in Srikakulam District.

Sri Challa Subbarayudu:—

1. Uuder the Andhra Pradesh Paddy procurement (levy) Order 1972 only these cultivators are liable for paddy levy who cultivate 2½ acres and more of the paddy. Area grown with paddy with the help of rain water alone is however totally exempt. Seperate slabs have been prescribed for major irrigation source and others. The following table will show the position.

Sl. No.	Area cultivated with paddy	Rate of levy per acre in terms of paddy in respect of lands cultivated under major irrigation sources.	Rate of levy per acre in terms of paddy in respect of lands cultivated under any other sources.
1.	2½ acres to 5 acres	3 Qtls.	1 Qtl.
2.	Above 5 acres and upto and inclusive of 10 acres.	4 Qtls.	3 Qtls.
3.	Above 10 acres	5 Qtls.	4 Qtls.

2. The order provides for exemption where the yield is less than 3 Qtls. an acre and for reduction in the scale of levy, if owing to seasonal conditions the crop suffers but without the yield being less than 3 Quintals.

3. Obviously there is differential treatment to areas served by assured irrigation and others and adequate care is taken of whose crops suffer.

4. No reports of arbitrary levy demands having been made by the officers have been received. Only those cultivators whose crops attract levy will be made to deliver paddy levey. No cases have been reported of arbitrary enhacnement of crop assessment by IAS officers. In individual cases where some big farmers tried to have their demand reduced by having their paddy cultivation broken up in the name of members of the joint family the levy demand was raised after verification of facts. Instructions have been issued by the Commissioner of Civil Supplies during his visit to Srikakulam on 5th and 6th February to the Collector and other officers not to insist on submission of individual applications by farmers whose crops have suffered where the entire tract has been affected; and to grant whatever concessions the producer levy order provides for on the basis of general conditions.

5. Unfortunately Srikakulam has had a bad tradition in the matter of procurement in the past. Procurement used to be nominal until 1972-73 when it was 2,593 tonnes. This figure went upto 11,493 in 1973-74. There was considerable resistance in 1972-73 and also 1973-74. There was lot of pressure brought to bear against procurement. As these pressure did not work a breakthrough could be acheved in 1973-74. There has been apparently no reconcilement yet among the cultivators and millers to the new descipline introduced. Stern action had to be taken against millers for milling secretively without any mill levy. Allegations of harassment have been checked up with the Collector who has informed that there was no such harassment and that procurement was being done only where crops have been fair. Those cultivators however who have tended to resist are, of course, being dealt with in terms of law.

6. It is not correct to say that there has been reduction in the rice allotment; the following figures would indicate.

	1973-74	1974-75
November	500	4000
December	200	1300
January	300	1500
February	400	1500

7. It is no doubt true that owing to inadequate rains in the intial months of kharif season and delayed transplantation the crop conditions in the district were not happy. In the 1974-75 karif Sompeta, Ichapuram, Tekkali, Pathapatnam, Narsannapet and Salur suffered in varying degress owing to inadequate and untimately rains. As against normal paddy area of 6,56,373 acres including 72,572 acres of dry paddy, in 1974-75 kharif, paddy could be raised over an area of 5,02,580 acres including 54,305 acres of dry paddy. The pertentage of the actual to normal paddy acrea was 77 in the district. Of this little over 3 lakhs is accounted for by Srikakulam, Cheepurupalli, Palakonda, Parvatipuram and Bobbili talukas which were not affected except for a very small area in Bobbili. In other talukas too crops have not been lost in the entire area. About 85,000 acres in those talukas out of a total of about a little less than 2 lakh acres have had a fair paddy crop. In other words against 5 lakh acres actually grown about 1,15,000 acres is reported to have been affected. This is apart from short cultivation by about 1,54,000 acres.

8. As for dry crops, they were all right except in Ichapuram, Sompeta and Narsannapeta talukas. Ichapuram which has only two

firkas with more than 50% of the villages covered by Udhanam co-coanut area, has only 6000 acres under dry crops. 40% of it was affected. Sompeta has 17,000 acres of dry crops and 8,000 acres of cashew nut crop. Dry crops suffered with less than 4 annas yield. In Narsannapeta taluk dry crop covering a little less than 23,000 acres (excluding dry paddy) really suffered, the yields being about 40% of the normal.

9. Rabi prospects are better than normal. An area of 30,950 acres has been programmed to be covered under paddy and 1,11,938 acres under irrigated dry crops.

10. The above facts do not make out a case for suspension or stoppage of procurement. Only such producers would be called upon to deliver paddy as would be really liable. Full regard will be had to the crop conditions in fixing the demand.

11. An amount of Rs. 15 lakhs was sanctioned for relief works–6.43 under plan and 8.57 lakhs under non-plan provisions and 15 lakhs for distress taccavi. There was no promise or commitment for additional Rs. 30 lakhs. The question of providing additional funds for relief works and distress taccavi is being considered separately on the basis of the report of Commissioner for Drought Relief. The question of suspension of collection of Government dues will be considered if there is really a case. Collector, Srikakulam has yet to submit a report in this behalf. He is expected to submit such a report by the end of this month. So far as co-operative loans are concerned it is not for the Government to order suspension. It is for the co-operative institutions to take a decision.

ఈ సందర్భంలో ఒకటి రెండు విషయాలు మాత్రం చెప్పదలచుకున్నాను. మూడు క్వింటాల్స్‌కంటే తక్కువ పండితే లెవీ ఆపరేట్ కాదు. పైన పండినా, మినహాయింపులు యివ్వడానికి కలెక్టరుకు అధికారాలు యివ్వడం జరిగింది ఆక్కడ పండినా కూడా ఇండివిడ్యువల్ సర్వే నంబరు కావచ్చు, ఒక ఏరియా కావచ్చు, వరహరామనాయుడుగారు చెప్పిన ప్రకారమే–పండినవాడు కూడా యివ్వకపోతే పండ నటువంటి వాడికి ఏక్కడ నుండి తెచ్చి పెట్టాలి ? పండకపోయినా పండినట్లు భావించి వారు నిర్భంధంగా వసూలు చేస్తున్నారంటున్నారు. అది నేను అర్థం చేసుకుంటాను. అటువంటి కేసులుంటే ఆ ఇండివిడ్యువల్ కేసుల విషయంలో తప్పక గట్టి చర్యలు తీసుకుంటాము. సానుభూతితో ఆలోచించి, ఆ జిల్లా ప్రజలకు యిబ్బంది లేకుండా చేస్తామని మనవి చేస్తాను.

ఇంక, లెవీ విషయంలో యిది శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిందే కాదు, రాయలసీమ జిల్లాలలో కూడా ఇదివరకు ప్రొడ్యూసర్స్ లెవీ లేనప్పుడు, మిల్లర్ లెవీ కూడా వాస్తవంగా రావలసినది రాకుండా వున్నదనేది యదార్థ విషయం. ఈ

విషయంలో కాస్త గట్టిగా వ్యవహరిస్తే తప్ప రాదు ఆ విధంగా గట్టి ప్రయత్నం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—ఇండివిడ్యుయల్ కేసెస్ చెప్పమంటారేమిటి ? 90 పర్సెంట్ పోయింది నాగావళి ఇరిగేషన్ విడిచిపెడితే-90 పాళ్ళ వందలేదని గోల చేస్తుంటే ఇండివిడ్యుయల్ కేసెస్ అంటారేమిటి ? ఒకసారి వారు అక్కడకు దయచేస్తే బాగుంటుంది.

శ్రీ నల్లాసుబ్బారాయుడు :—ఎంక్వైర్ డిస్ట్రిక్టు దెబ్బతిన్నదనేది సరికాదని కలెక్టరు నుంచి మాకు వచ్చిన రిపోర్టు, పూర్తిగా దెబ్బతిన్నదనేది సరికాదని నేను మనవి చేస్తున్నాను.

Sri Rangababu (Ichapuram):—I have information from Kadam Village of Patapatnam Taluk, one Jagannatham has been given notice. He was willing to give. But on the instructions by some influenced persons, the Deputy Tahsildar of Pathapatnam, the sub-Collector of Tekkali in whose jurisdiction it is, took the law and order into his hands and he seized all the 110 bags from him. It is telling not on the officer but on the legislators also. This is one point. Another thing is that in the same village, according to the Oriya custom, they crush the crop in the month of February. Whether a notice was given or not, the Sub-Collector has taken the law and order situation into his hands and seized all the paddy and took away 500 quintals. Therefore, will the Honourable Minister for Civil Supplies order enquiry into such grave practices.

Sri Chall Subbarayudu:—I will take note and take action.

re: Fixing of Sugarcane price at Rs. 120 per ton by Government.

10-50 a.m. * శ్రీ ఎం. నారాయణరెడ్డి (బోధన్) :— అధ్యక్ష, ప్రయివేటు యాజమాన్యంలో వున్న చక్కెర ఫ్యాక్టరీలు తన్ను చక్కెర ధర 120 రు. లుగా ప్రభుత్వం నిర్ణయించింది. అది తాత్కాలిక ధర. స్వేచ్ఛగా అమ్మిన 75 శాతం చక్కెరలో అదనంగా లాభాలు వచ్చినదాంట్లో 60 శాతం రైతులకు యివ్వాలని 9 నవంబరు, 74న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది. దానిని గవర్నమెంటు— కో ఆపరేటివ్ ఫ్యాక్టరీలు తప్ప ప్రయివేటు ఫ్యాక్టరీలు ఆ ఉత్తరువును అమలు చేయడంలేదని ప్రభుత్వ దృష్టినీ, మంత్రిగారి దృష్టినీ ఆకర్షించడానికి యీ తీర్మానం తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం చెరకు ఉత్పత్తిదారులతో కొన్ని సమావేశాలు జరిపి యీ విషయాలన్నీ సమగ్రంగా చర్చించి రైతులకు గిట్టుబాటు ధర ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ యిస్తేనే యీ చెరకు ఫ్యాక్టరీలు ఆడడం గానీ, చెరకు రైతులు ఎక్కువగా చెరకు వేయడం గానీ, చెరకు పరిశ్రమాభివృద్ధి కావడం గానీ జరుగుతుందనే ఉద్దేశంతో యీ నిశ్చయం చేశారు. నవంబరులో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 50 శాతం పీ మగత్ వేల్పులో వచ్చే

లాభాలు యివ్వాలన్నప్పుడు 66 శాతం కేన్ గ్రోయర్సుకు యివ్వాలి. తాత్కాలికంగా ప్రతి టన్ను చెరకుకు 120 రూపాయలు యిచ్చి, ఆ సీజను అయిపోయి లెక్కలు చూచుకున్న తరువాత లాభాలనుసరించి రైతులకు ఎక్కువ ధర వస్తుంది, అప్పుడు యిస్తారు అనే నిర్ణయం ప్రకారం ప్రభుత్వంవారు నవంబరు 9, 1974 లో ఉత్తరువు జారీ చేశారు. ఈ ఉత్తరువు 20 చక్కెర ఫ్యాక్టరీలకు వర్తించేటట్లు జారీచేశారు. కానీ, దానిని గవర్నమెంటు ఫ్యాక్టరీలు, కో ఆపరేటివ్ ఫ్యాక్టరీలు తప్ప యితర ఫ్యాక్టరీలు అమలుచేయడం లేదు. కొన్ని ప్రయివేటు ఫ్యాక్టరీలవారు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరకూడా రైతులకు యివ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు ప్రకారం ఏ ప్రయివేటు ఫ్యాక్టరీకూడా అమలుచేయడం లేదు, కొన్ని ప్రయివేటు ఫ్యాక్టరీలు కేంద్ర ప్రభుత్వం ఉత్తరువుల ప్రకారంకూడా డబ్బు చెల్లించడం లేదు. చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ రైతులకు యివ్వవలసిన డబ్బు - 60 లక్షల రూపాయల పేమెంటు ఆగిపోయింది. గతములో మూడు నాలుగు సంవత్సరాల నుంచీ కూడ కేన్ గ్రోయర్సుకు అదనంగా ధర యివ్వాలని మన ప్రభుత్వం చేసిన నిర్ణయాలు ప్రయివేటు ఫ్యాక్టరీ యజమానులు ఉల్లంఘిస్తూనే వచ్చారు ఉన్న చట్టములో సవరణచేసి ఎక్కువ అధికారాలు పొంది వారిపై నగట్టి చర్యలు తీసుకోడానికి, క్రమశిక్షణలో ఆ ఫ్యాక్టరీలు నడిచే విధంగా ఒత్తిడి తేవడానికిగాను చట్టములో సవరణలు తేవడానికి నేను 1972 లో ఒక ప్రయివేటు బిల్లు ప్రతిపాదించాను. అప్పుడు అటువంటి బిల్లును మేమే తెస్తామని ప్రభుత్వం హామీ యిచ్చింది. కానీ యింతవరకూ ఆపని చేయలేదు. దీని పరిష్కారానికి రెండు మార్గాలున్నాయని నేను మంత్రిగారికి సూచన చేస్తున్నాను. షుగర్ కేన్ పర్చేజ్ అండ్ రెగ్యులేషను యాక్టు, 1961 అని మన స్టేటు గవర్నమెంటు చట్టం ఉన్నది. అందులో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రతి ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా యివ్వాలి అని సవరణ తీసుకురావడానికి అవకాశం ఉన్నది. ఇంతవరకూ ప్రభుత్వం యీ దిశలో ఆలోచించలేదు. 1961 చట్టంలోనే సవరణ తెచ్చే అధికారం, అర్హత మన ప్రభుత్వానికి వున్నాయి. ఆ పవర్సు ఎందుకు వినియోగించడంలేదో అర్థం కావడం లేదు. ఆ పని తప్పకుండా చేయాలి. రెండవది, ఒకసారి గవర్నమెంటు అన్ని ఫ్యాక్టరీలకూ వర్తించే ఆర్డరు తీసి, అందరూ యీ ధర యివ్వాలన్నప్పుడు ప్రయివేటు రంగంలోని ఫ్యాక్టరీలు ఆటువంటి ఆర్డరును అమలుచేయకపోతే ప్రభుత్వం తగిన చర్య తీసుకోకపోతే యితర యిండస్ట్రీలు — ప్రయివేటు సెక్టారులో వున్న యితరులు కానీ ఎట్లా ప్రవర్తన చేస్తారో ఆలోచించవలసివుంటుంది. ఆంధ్ర ఏరియాలోని కొన్ని ప్రయివేటు ఫ్యాక్టరీలు ఒక్కొక్క సీజనులోనూ 4 కోట్లు, మూడు కోట్లు రెండున్నర కోట్లు, రెండు కోట్లు — ఎక్కువగా లాభాలు పొందుతూ వున్నాయి. వారి ఎక్కౌంటు బుక్సులో వచ్చే లాభాలు చూపించరు. ఇంత అధిక లాభాలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వ ఉత్తరువులను అమలు చేయనప్పుడు ప్రభుత్వం ఎటువంటి కఠినచర్య కూడా తీసుకోలేదు. దాని ఫలితంగా రైతులకు గిట్టుబాటు ధర లభ్యం కావడం లేదు. 30 జూన్ 72 లో యీ ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని మన అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దానిని సెంట్రలు గవర్నమెంటుకు పంపించి, వారు తొందరగా జాతీయం చేయాలన్నారు. కానీ

యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే జాతీయకరణ చేయవచ్చునని వివిధ రాష్ట్రాలకు ఆదేశాలివ్వడం, సలహా యివ్వడం జరిగింది. అందువల్ల సెంట్రలు గవర్నమెంటు మాత్రమే చేయాలని ఏమిలేదు. జాతీయం చేసి, నష్ట పరిహారం యివ్వడానికిగానీ, యితర ఏర్పాట్లకు గానీ రాష్ట్ర ప్రభుత్వమే చేసుకోవచ్చునని వారు సలహా యిచ్చారు. ఆ సలహాను పురస్కరించుకొని యీ సంవత్సరమే యీ ఫ్యాక్టరీలను జాతీయం చేయాలి. జాతీయం చేసి, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు, యింతవరకూ రైతులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలసినదిగా నేను మంత్రిగారిని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

11-00 a.m.

శ్రీ ఎమ్ ఓంకార్ :—అధ్యక్ష, నారాయణరెడ్డిగారు చాలా వివరంగా చెప్పారు, మొత్తంపై మంత్రి వర్గం దృష్టిలో పెట్టుకోవలసింది ఏమిటంటే 8.5 శాతం రికవరీ కంటె ఎక్కువ వచ్చిన దానికి ప్రతి పాయంటుకు ఒక రూపాయి చొప్పున పెంచాలని వచ్చిన లాభాలలో 50 శాతం కూడ ఈ రేట్‌తో పాటు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వందానిని 60 శాతంగా నిర్ణయించి నప్పటికి దానివి కుంటి సాకుగా చూపి యజమానులు ఇవ్వడం లేదనేది ప్రభుత్వం గమనించాలి ఎంత కావాలంటే అంత పెంచుకోడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఇచ్చారు దానిని పురస్కరించుకునే పెంచడం జరిగింది. ఎడ్ హాక్‌గా నిర్ణయించిన రు.125 లు మాత్రమేకాక రు. 150 లు పైగా వస్తాయనేది రైతుల అనుభవం. అందువల్ల టన్నుకు రు. 150 లు నిర్ణయించాలని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రు 125 లు కూడా ప్రవేటు మిల్లు యజమానులే అమలు చేయకపోవడం చాలా ధారుణమైన విషయం. ఏ కాంపేన్సేషన్ లేకుండా నేషనలైజేషన్ ఎంత తొందరగా చేస్తే అంత తొందరగా ఈ రోగాలన్నీ కుదురుతాయి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్ష, ఇందిరా గాంధిగారిదైనా వెంగళరావు గారిదైనా ఈ సోషలిస్టు ప్రభుత్వం రోజూ ప్రతికలలో ఎన్నో చెబుతూంటారు. దానికి భిన్నంగా పనులు చేస్తూంటారు. కరప్షన్‌కు సోర్స్ ఎక్కడ ఉందంటే బిజినెస్ పీపుల్‌లో ఉంది. 20 చక్కెర ఫ్యాక్టరీలు ప్రైవేటు రంగంలో ఆంధ్రలో ఉన్నాయి. తెలంగాణాలో ఒక్కటి కూడాలేదు. ఉన్నవన్నీ ప్రభుత్వ కంట్రోలులోనే ఉన్నాయి. ఎన్నికలలో డబ్బు కావలసి ఉండడంవల్ల మంత్రివర్యులే వారిని పోషించి పని చేసుకుంటున్నారు. నేను సీరియస్‌గా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ధరలు నిర్ణయించడంలో విఫలమైనది. పంజాబు ప్రభుత్వం తెచ్చిన ప్రెషర్ వీరు తీసుకురాలేక పోతున్నారు. కొన్ని పొరపాట్లు చేయడంవల్ల కేంద్రంపై ప్రెషర్ తీసుకురాలేక పోతున్నారు. పంజాబు ప్రభుత్వం గోధుమకు రు. 150 లు తెచ్చుకున్నారు. ధాన్యం విషయంలో మనం ఫెయిల్ అయినాం. చెరుకుకు కూడా పంజాబు ప్రభుత్వం మనంకె ఎక్కువ తెచ్చుకున్నారు. మనం తెచ్చుకోలేక పోయినాం. మరల గ్రామాలకు పోయి వోట్లు అడిగితే పడవు. భారత ప్రభుత్వం విదేశ మార్కెట్లులో మార్కెటు రేటు కంటె తక్కువకు చూపి డబ్బు మిగుల్చుకోడం జరుగుతోంది పత్రికలలో వస్తున్న విషయం. క్వింటాలు రు. 1500 లుంటే రు. 1000 లకు నిర్ణయం చేసుకుంటున్నారు. రైతు దానికి

నోచుకోలేకపోతున్నాడు. 66 శాతం కంటె వస్తే ప్రతి ఎక్స్‌ట్రా పాయంటుకు ఇప్పిస్తాం అన్నారు. నవంబరు నుండి ఇంతవరకు అమలు చేయలేక పోయారు. రచయితలపైన ప్రజలపైన మీసా ప్రయోగించి హరాస్ చేస్తున్నారు. ఇష్టం లేని పార్టీలపై ప్రయోగం చేస్తున్నారు. మీరు సోషలిస్టు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు కదా. చల్లపల్లి మీద ఎందుకు మీసా ప్రయోగించలేదు? కోట్లు గడించుకుని చిన్న వారికి ఇవ్వవలసింది ఇవ్వకుండా ఉన్న వారిపై ఎందుకు మీసా ప్రయోగించడం లేదు? కానన సభ ఏకగ్రీవంగా చక్కెర ఫాక్టరీలను జాతీయం చేయాలని నిర్ణయం చేసింది. దానిని ప్రభుత్వం తప్పించుకోడానికి మార్గం లేదు, వాటిని అమలు చేయిస్తారా లేదా? లేక వెంగళరావు గారి ప్రభుత్వం రాజీ మా పెడతారా? లేకపోతే ఎన్నికల కోసం ఈ 20 మిల్లుల నుండి డబ్బు తీసుకునే అప్లే ఉంచుతారా?

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్ష, కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం చెరుకు ధర మినిమం టన్నుకు రు. 85 లు చేసింది. ఓపెన్ మార్కెటులో ఎక్కువ ధరకు చక్కెర అమ్మడంవల్ల వచ్చిన డబ్బుతో 50 శాతం ఉత్పత్తి చేసిన రైతులకు ఇవ్వాలనే నిర్ణయం కూడా ఈ సంవత్సరం తీసుకోడం జరిగి ది. రికవరీ ఎక్కువ ఉంటే ఆప్రకారంగా పెంచుతారు. అది మినిమం పైస్. ఈ ధరను నిర్ణయించే అధికారం కేంద్రానికి ఉంది కాని రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు. చెరుకు ఉత్పత్తి చేసే రైతు ప్రతినిధుల రాష్ట్ర సమూనికి అధ్యక్షులైన నారాయణ రెడ్డి గారు, తదితరులు రైతులకు గిట్టుబాటుధర లేదని దానిని పెంచాలని చెప్పినప్పుడు ఎన్నో సార్లుగా వారితో చర్చించి వారి ఆమోదంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎడ్ హాక్ బేసిస్ పై రు 125 లు టన్నుకు ఇవ్వాలని ఓపెన్ మార్కెటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 50 శాతాన్ని 66 శాతం చేయాలని నిర్ణయించడం జరిగింది గౌరవ సభ్యులు ఓంకార్ గారు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇందులో వుంచే అధికారం లేదు పీటిని పబ్లిక్ సెక్టరులో ఉన్న ఫాక్టరీలలోను సహకార రంగంలో ఉన్న ఫాక్టరీలలోను వెంటనే అమలులోనికి తేవడం జరిగింది. ప్రవేటు ఫాక్టరీ యజమానులను పిలిచి ఎంత నచ్చ చెప్పాలో అంతగాను నచ్చచెప్పడం జరిగింది. గతంలో కూడా వారిని పిలిచి ముఖ్య మంత్రి గారు కాని ఇతరులు కాని మాట్లాడినప్పుడు వారు ఒప్పుకోడం, తరువాత అమలు చేయకపోడం జరుగుతూనే ఉంది. ఈ సంవత్సరం కూడా రైతులకు సంబంధించి అమలు చేయాలని ప్రభుత్వం మర్యాదతో ఎంత గట్టిగా వారికి చెప్పాలో అంతగాను చెప్పడం జరిగింది. వారు అమలు చేయకపోడం ఎంతో బాధగా ఉంది. ఏ నాటికైనా వారిలో హృదయ పరివర్తన వచ్చి—

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—కసాయి వానికి హృదయ పరివర్తన వస్తుందా?

శ్రీ పి. జనార్థనరెడ్డి :—హృదయ పరివర్తన వస్తుందని ప్రభుత్వం కూర్చుంటుందా?

శ్రీ జె. చొక్కారావు :—ఎప్పటికైనా వస్తుందనే ఆశిస్తున్నాం. ప్రభుత్వానికి వారిపై ఎంత మాత్రం సానుభూతి లేదు. మనకు అధికారం లేదు కనుక ఈ విష

యంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించే శాసనాలలో ఏ మార్పులు తేవాలనే విషయమై చర్చచేయడం జరుగుతోంది. నేను హృదయ పరివర్తన అంటే కొంత మందికి ఆశ్చర్యం కలిగింది. పబ్లిక్ సెక్టరులోను సహకార రంగంలోను అమలు చేయాలని రైతు సంఘాలు ఆదిగిన తరువాత అమలు చేస్తూ ప్రకటించిన తరువాత కూడా ఒకటి రెండు చోట్ల సమ్మెలు చేయించడానికి రైతు సంఘాలకు శక్తి ఉంది కాని ప్రవేటు సెక్టరులో వారు వత్తిడి తీసుకు రాగలగడం లేదు.

శ్రీ బి. యల్లారెడ్డి :—వారి స్టేటుమెంటు సరియైనది కాదు. అక్కడ కూడా 11.10 a.m ఆందోళన చేస్తున్నాం.

శ్రీ జె. చొక్కారావు:—అక్కడ చేసినా సాగడం లేదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—భూస్వాముల తరపున చేయడం కాదు. రైతాంగం తరపున ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సభ పోరాటం చేయాలి.

శ్రీ జె. చొక్కారావు :— ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా మార్పులు చేయాలని ఆలోచిస్తున్నాం గౌరవసభ్యులు నారాయణరెడ్డిగారు ఒక మాట అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినటువంటి ప్రయిస్ కూడా యివ్వడం లేదని. అటు వంటిది మాత్రం ఎక్కడా కూడా మా దృష్టికి రాలేదు. ఎక్కడైనా ఉంటే వెంటనే కఠినమైన చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను చెఱకు ధర యివ్వడం కూడా బొబ్బిలిలో 85 రూపాయలు టన్నుకి ఉంటే 110 యిస్తున్నారు సాలూరులో 98 రూపాయలుంటే 117 యిస్తున్నారు. శ్రీకాకుళంలో 87 రూపాయలుంటే 110 యిస్తున్నారు. పిఠాపురంలో 91 రూపాయలుంటే 110 రూపాయలు యిస్తున్నారు. సామర్లకోటలో 98 రూపాయలుంటే 98 రూపాయలే యిస్తున్నారు. చాగల్లులో 103 రూపాయలుంటే 107 యిస్తున్నారు. తణుకులో 101 రూపాయలుంటే 120 రూ.లు యిస్తున్నారు. ఉయ్యూరులో 102 రూపాయలుంటే 114 రూపాయలు యిస్తున్నారు, చల్లపల్లిలో 97 రూపాయలుంటె 120 యిస్తున్నారు. చల్లపల్లిలో కొన్ని వారాలనుంచి...

శ్రీ పి. జనార్దనరెడ్డి :— 65 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నవి.

శ్రీ జె. చొక్కారావు :— రేటు 120 రూపాయలు యిస్తున్నారు, అట్లా ఏదైనా ఉంటే లేఖెస్టు యిన్ఫర్మేషను తెలుసుకుని ప్రయిస్ కంటె తక్కువ యిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ యిస్తున్నాను. దీనిని జాతీయం చేయాలని క్రిందటి పర్యాయం శాసన సభ తీర్మానం చేయడం జరిగింది. దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. యూ. పీ. లో కూడా అక్కడ యడ్వకేటు జనరల్ యిచ్చిన ఒపినియనుకి ఆటార్ని జనరలు కేంద్ర ప్రభుత్వానికి యిచ్చిన ఒపినియనుకి కొంత భిన్నంగా ఉంది. ఈ విషయంలో మన కేంద్ర ప్రభుత్వం యొక్క వ్యవసాయ శాఖ మినిస్ట్రీలోని అధికారులతో, షిండేగారితో, నేను యిండస్ట్రీ డిపార్టుమెంటుకి సంబంధించిన ఆఫీసర్సు స్థాయిలో కూడా చర్చ జరిగింది. దానిలో మాత్రం

కేంద్రప్రభుత్వం యొక్క నిర్ణయం మీదనే ఆధారపడి ఉంది. ఎవరైనా గౌరవ సభ్యులు వీరితో ప్రభుత్వానికి లాలూచి ఉందని అనుకోవడం పొరపాటు. కొందరు కేన్ గ్రోయర్ సంఘానికి సంబందించిన గౌరవసభ్యులు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయివేటు ఫ్యాక్టరీలలో కూడా అమలు చేయించాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వానికి ఈ అంశం మీద శాసనబద్ధమైన అధికారం లేకున్నా, చేస్తున్న కృషి, ప్రయత్నం వారికి తెలుసు. కనుక ఎవరికైనా గౌరవసభ్యులకు యిటువంటి అభిప్రాయం ఉంటే హర్షించకూడదని మీ ద్వారా మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎం. నారాయణరెడ్డి :—అధ్యక్ష. 66% అదనంగా రైతులకు యివ్వాలని ఏదైతే ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసినదో గౌరవనీయులు వ్యవసాయ శాఖామాత్యులు కృషిచేసినారో, వారికి గల సానుభూతికి కేన్ గ్రోయెర్సు తరపున అభినందిస్తున్నాను. మంత్రిగారు ఒక విషయం చెప్పవలసి ఉంటుంది. ప్రయివేటు ఫ్యాక్టరీల యజమానులలో హృదయ పరివర్తన వేచి చూడాలంటే జమీందారులకు హృదయ పరివర్తన వచ్చేవరకు ఆగలేదు కదా. బ్యాంకుల యాజమానులకు హృదయ పరివర్తన వచ్చేవరకు ఆగలేదు కదా. చట్టాలు పాసు చేయడం జరిగింది. ప్రభుత్వం దీనిని ప్రెస్టిజ్ యిస్యూగా తీసుకోవాలి. నాలుగు సంవత్సరాలనుంచి యిట్లానే జరిగింది. కనీసం వారు అమలు చేసే స్థితి లేకుంటే ఉత్తరువు చేసే శక్తి ఉత్తరువు అమలు పరిచే అవకాశము ఉన్నది. ఒకసారి ఉత్తరువు జారీ చేసినారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం యిదొక ప్రెస్టిజ్ యిస్యూగా తీసుకుంటేనే గాని ప్రజా ప్రతినిధులు యిదొక ప్రెస్టిజ్ యిస్యూగా తీసుకుంటేనే గాని యిది అమలు అయేది కాదు. మనసుంటే మార్గం ఉంటుంది. యూ. పి., బీహారు, కర్ణాటక ముఖ్య మంత్రులతో మాట్లాడినప్పుడు ఏ ప్రయివేటు ఫ్యాక్టరీ కూడా ప్రభుత్వం యిచ్చిన ఉత్తరువుకు విరుద్ధముగా పోనే లేదని చెప్పారు. అన్ని రాష్ట్రాలలో చట్టాన్ని అమలుచేసినప్పటికి యిదే రాష్ట్రంలో అమలు చేయడం లేదు. దీనిగురించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు చాలా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. జారీ చేసిన ఉత్తరువులను అమలు పరచాలి. లేకపోతే It is creating a bad impression. So in the interests of our own prestige, you must see that it is implemented. జాతీయం చేయడానికి ఫ్యాక్టరీవారికి నష్టపరిహారం యివ్వడానికి డబ్బు కావాలంటే ఎంత డబ్బు అవసరమో అంత డబ్బు యిస్తామని తీర్మానాల ద్వారా రిప్రజెంటేషన్సు ద్వారా పబ్లికు మీటింగులో చెప్పారు. దానికి కేన్ గ్రోయర్సు సిద్ధముగా ఉన్నారు. దీనిగురించి ఆలోచిస్తారనే నమ్మకంతో రైతులున్నారు. ఈ కార్యక్రమం సాధించాలని కోరుతున్నాను.

(శ్రీ జె. చొక్కారావు :—ప్రభుత్వం, వారికి కఠినమైన పదాలలో చెప్పడం జరిగింది. ఈ నాడు ఈ సభలో కూడా హృదయ పరివర్తన అంటే సభయొక్క అభిప్రాయం తెలుసుకుని సరియైన త్రోవలోకి వస్తారని ఆశిస్తున్నాను. ఈ మాటలో చాల కఠినమైన అర్థం ఉంది. ఎన్నటికైనా వారు శాసనం యొక్క అధికారాన్ని ఉల్లంఘించడానికి శక్తి తగ్గుతుందని సరియైన మార్గంలోకి వస్తారని ఆశిస్తూ ప్రయత్న లోపం ఉందదని తమ ద్వారా మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

re : Break-down of N. S. F. Unit at Zaheerabad.

11-20 a.m.

